Reg No. 1118. విడిపత్రి రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Monday, 7-6-43 No. 56

ఇటలీ నౌకాకేంద్రాలపై విమానదాడులు

లండను, జూను 7:—

స్టాక్‌హోంవార్త: స్వీడిష్ జాతీయులు రోంవగరాన్ని భారీ నెయ్యటం ఉత్తమమని రోంలోని స్వీడిష్ రాయబార కార్యాలయంవారు హితవు నిచ్చినట్లుగ స్వీడన పత్రిక రోం విలేఖరి వార్తవల్ల తెలుస్తోంది.

ఇటలీ వాణిజ్యదళ సంగిడ్డత

కొద్ది నోటీసులో యుద్ధంలో పాల్గొనటానికి ఇటలీ నౌకాదళం సిద్ధం గావుండాలని ఉత్తరువులు జారీచేయబడినట్లు ఆది వారం రాత్రి మురాలో రేడియో చెప్పింది. విమాన దాడులు జరుగకపని అంతకన్న క్షేమప్రదేశాలకు కార్మికులు జారి పోతే కోర్టు మార్షల్ చెయ్యబడవలెనని ముస్సోలినీ హెచ్చరించాడట. జనరల్ పరియాని, ఆల్బేనియా గవర్నరు కోస్తారక్షణ పర్యవేక్షణచేసివచ్చినాడట.

అక్షరాజ్యాల పాట్లు

మధ్యధరాలోని దీవులకు సైనికులను, సరంజామాను చేరవెయ్యవలెనని అక్షరాజ్యాల పడేపాట్లు వర్ణించరానివనీ అందు వాటు విఘటులు అవుతున్నారని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

పాంటిలేరియాపై బాంబులు

పాంటిలేరియాపై తీవ్రంగాను పునఃపునః దాడులు జరిగినవని నిన్నటి ఇటలీ ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది. స్పెయిన్‌పైనా కార్సికా రాష్ట్రంలోని ఇతరప్రదేశాలపైన జరిగిన దాడులవల్ల నష్టాలు కలిగినవని గూడా సదరు ప్రకటన చెపుతోంది.

నావల ముంపు

ఏజీయను సముద్రములో మిత్రవిమానాలు శత్రునౌకల పని పట్టించినవి. అందువల్ల ప్లాంటిలీయా దీవిలోని ఒక రేవులోని రెండు నౌకలు శుక్ర, శనివారాలలో మునిగబడినవనీ, లెరకాస్ దీవిలో ఒక స్టైర్జడు నష్టపరుపబడినదనీ మధ్యప్రాచ్య ప్రకటన తెలుపుతోంది. కటానియా నౌకాశ్రయముపై మిత్రవిమానాలు శుక్రవారము రాత్రి దాడి జరిపెను. మిత్రవిమాన మొకటి తిరిగి రాలేదు.

స్పెజియాపై దాడి

లా స్పెజియా అనే ఇటలీ నౌకా కేంద్రాన్ని యుద్ధనౌక లున్నచోట మిత్రవిమానాలు బహు సంరంభంతో దాడిచేసినవి. ఇంగ్లండు నుంచీ, ఉత్తర ఆఫ్రికా నుంచీ గూడా బయలుదేరిన విమానాలు కలసి పని చేసినవి. ఇలా పరిపేనుకోజుల్లో ఇక్కడ కిది ఆరోసారిదాడి. నేపుల్స్‌పైదాడి జరిగిన రోజున 350 టన్నుల బాంబులు ముట్టిని ఇక్కడ వాటిపట్టారు.

ఆయుధాల పైదాడి ప్రత్యేకంగా ఆలోచించి జరుపబడింది. విటారియో 1941 లో టరాంటోపద్దనిష్ప్రయోజనమైనదిగ పలుపబడెను. విటారియోగతిగూడా అటులే అయెను. మిగిలిన రెండువిటారియోక్లాసులైన ఇంపెరో, రోమా.

నివరాలు

స్పెజియాపై శనివారం దాడిజరిపినపుడు మిత్రవిమానాలు దాకులపై వేసినబాంబులు క్రేలినవి, పెద్దగుంటలు లేనివి. పాంటెరోమానీపద్ద నౌకలపైనా, పాంటెలేరియాపైనా సార్డీనీయాలోని విమానాశ్రయాలపైనా దాడిజరిగెను.

ఆరు శత్రువిమానములు నాశన మొనర్చబడెను. మనవి మూడు కనిపించుటలేదు. శనివారంనాడు పాంటిలేరియాపైన సరద్రంపైనుంచి నౌకలు కాల్చెను.

మిత్రరాజ్యాల కేమీ ఇందువల్ల నష్టం కలుగలేదు. జూన్ 1 వ తేదీ రాత్రి శత్రుకాన్వాయిని నష్టపరచెను. ఇందు బ్రిటిషు నౌక జర్విస్, క్వీన్ ఆఫ్ గ్రీస్ డిస్ట్రాయరు ఇందు పాల్గొనెను. అని ఆఫ్రికానుంచి వెలువడిన మిత్రరాజ్యప్రకటన తెలుపుతోంది.

స్పెజియా జనావాసం అగ్నేయంగా 50 మైళ్ల దూరంలోవుంది. అది దానిపై ఆరునిమిషాల దాడిలో 100 విమానాలు మిత్రరాజ్యాలవి పాల్గొనెను ఆఫ్రికానుంచి ఇటలీలో ఉత్తరానున్న మూరపట్టణాన్ని కొట్ట గలదని ఇందువల్ల వ్యోతకమైంది. 850 అడుగుల వర్తకనౌక ఒకటి ఇక్కడ ముంచబడెను. కర్మాగారాలపై బాంబులు వెయ్యబడెను. సార్డీనియాలో నూస్సారటీమీద బాంబులు వెయ్యబడెను. ఇందు శత్రువిమానాలు వాల్లు కూల్చబడెను.

ఇక్కడ విమానాశ్రయంలో వుండిన 20 లో 12 విమానాలు, భవనాలు దాడిలో దెబ్బతిన్నవి.

ఐరోపాపై దండయాత్ర

నేడో-రేపో

అమెరికా రేడియోవ్యాఖ్యాత ప్రచారం

న్యూయార్కు, జూను 7:—

ఐరోపాపై దండయాత్రకు సుముహూర్తం వచ్చింది. అది నేడో రేపో గాని ఎక్కువ దూరంలేదు." అనే అభిప్రాయాన్ని ప్రజలలో కలుగజేస్తూ, అమెరికాయందంతటా, రేడియోవ్యాఖ్యాత లిపుడు ప్రసంగాలు ప్రారంభించారు.

మధ్యధరాలో అక్షరాజ్యాల దీవులపై దండయాత్ర అచిరకాలంలోనే సాగింపబడునని విమర్శకు అందరకూ కనుపిస్తున్నది. కాని అంతకంటె ఎక్కువ వివరాలను ఎవరూ చెప్పగల్గుటలేదు.

ఇటలీ ప్రజలు మాత్రం ఐరోపాఖండ భూభాగంమీద పెద్దదెయ్యాన సేనల దింపడానికి ఇంకా కాలం పరిపక్వం కాలేదని అనుకుంటున్నారు.

లండను, జూను 7: —

12 జర్మను విమానాలు ఇంగ్లాండు అగ్నేయకోస్తాలో నౌక పట్టణమును యీవారి మధ్యాహ్నం బాంబుచేసెను. అనేక బాంబులు దీని ప్రదేశాలలో పడెను. అయితే కొన్నిమాత్రం కార్మికుల నివాసములపై పడెను. కొన్నియిండ్లు నాశనమయ్యెను. అగ్నికలు చెలరేగెను.

లండనులో చర్చిలు

యుద్ధం విషమఘట్టం

త్వరలో ప్రారంభం

లండన్, జూను 6: —

చర్చిలు ప్రధాని పునరాగమనం త్వరలోనే యూరోపుఖండ యుద్ధం విషమఘట్టం యొక్క ప్రారంభానికి సూచనమని బ్రిటిషు పత్రికలు అభిప్రాయం జెలిపియున్నవి.

మిత్రదేశాలు రష్యా తో డ్వాటు తో యూరోపుఖండం హిట్లరుపైన్యాలను ఓడింపగల్గి ఆసియాలో జపానీయుల దెబ్బకొనుటకై నాశ సహాయ్యం పంపి అన్నపటి శత్రువును కూడా జయించగలుగునని యిపుడు రాజకీయవేత్తలు అభిప్రాయపడుచున్నారు. వాషింగటను ఉత్తరాభిశాలలో జరిగిన నిర్ణయాల ఫలము రాబోవు యుద్ధ చర్యలవల్ల విదితమగును. శత్రువులు దీ మరతుగా లొంగుట తప్ప వేరే మార్గము వారికి యుండదని న్యూస్ క్రానికలు పత్రిక వ్రాసెను. చర్చిలుగారు జిబ్రాల్టరులో దిగినపుడే భవ్య కార్యక్రమము సిద్ధమైయుండెను.

బ్రిటిషు మంత్రివర్గ సమావేశ ప్రాముఖ్యం

వాషింగ్టను ఆల్లియర్కులలో జరిగిన యుద్ధ నిర్ణయములను వెంటనే ఆమోదించవలెనని చర్చిలుగారు కోరుటచేతనే ఇంత శీఘ్రముగా బ్రిటిషు మంత్రివర్గము సమావేశమయ్యెనని అమెరికను లనుకొనిరి.

బ్రిటిషు మంత్రివర్గ సమావేశము

చర్చిలుగారు బ్రిటనుకు విచ్చేసిన తర్వాత బ్రిటిషుపైలటు విమానములకు ఆసంగతి తెలిసి వారి విమానమును వెంటబెట్టుకొనివచ్చెను. చర్చిలుగారు రాగానేవారి రాకకు సంతోషము తెలుపుచున్నారు బ్రిటిషు మంత్రివర్గము సమావేశమయ్యెను.

వెంటనే యూరోపుపై దండయాత్ర?

న్యూయార్కు, జూను 6: —

చర్చిలుగారు లండను చేరుట, యూరోపుపై దండయాత్ర ప్రారంభమగుటకు సూచనయని న్యూయార్కు పోస్టు న్యూయార్కు సన్ అను అమెరికను పత్రికలు వ్రాసినవి.

లండను, జూన్ 6: —

పార్లమెంటు కామన్సుసభ కూడ సమావేశమై మొట్టమొదట నోటీసు చర్చిలుగారు ప్రసంగింతురు.

రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాలు

బొంబాయి, జూను 7:—

బొంబాయి రాష్ట్రంలోగూడా మిశ్రమ మంత్రివర్గమును ఏర్పరచడమునకు బొంబాయిశాసనసభలలో కాంగ్రెసుతో సంబంధములేని అన్నిపార్టీలవారున్ను ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెసుపార్టీవారు తప్ప తక్కిన అన్నిపార్టీలవారున్ను మంత్రివర్గమునకు అనుకూలమైన పక్షంలో చేరతారని దారిసరుచి ప్రయత్నం చేస్తున్న నాయకులు వెల్లడించారని పూనానుండి ఒక విలేఖరి వ్రాసిన లేఖ యీవారం బొంబాయి క్రానికలు పత్రికలో వుంది

సంయుక్తరాష్ట్రాలలో

లఖ్నో, జూను 7:—

సంయుక్తరాష్ట్రాలలో కూడా మిశ్రమ మంత్రివర్గమును ఏర్పరచడమును గురించి రాష్ట్రీయ హిందూమహాసభ నాయకులన్న రాష్ట్రీయ ముస్లిలీగు నాయకులన్న యిష్టాగోష్టిగా సంభాషణలను జరుపుతున్నారు గవర్నరు యిప్పుడు సయిలాలలో వున్నాడు. మిశ్రమమంత్రివర్గమును ఏర్పరచడమును గురించి యీ నాయకులలో ఎవరున్ను యిప్పటివరకున్ను గవర్నరుతో మాట్లాడివేసరు తెలిసింది. ప్రతిసంవత్సరన్ను వేసవికాలంలో గవర్నరు సయిలాయిలోనే వుంటాడు.

ఆరైంటైనా కొత్తప్రభుత్వం

అమెరికా అనుకూలవైఖరి

బోనస్ అయర్సులో ప్రశాంత పరిస్థితులు

న్యూయార్కు, జూను 7:—

జనరల్ రాసన్ కొత్తప్రభుత్వం ఈక్రింది వారలవుతారని తెలుస్తోంది.

వైస్ ప్రెసిడెంటు అడ్మిరల్ సాబోట్యూరో. మంత్రులు: రేవే అడ్మిరల్ పెగంగోస్టోర్మి (దేశాంగం) జనరల్ డీగోమాన్ (వ్యవసాయం) జనరల్ మాల్టి సెజ్ (విదేశాంగం) జనరల్ కిస్తారిని (పబ్లిక్ వర్క్స్) జోస్ మారియారోసా (ఆర్థికశాఖ) పెనిలోన్యూరో (నౌకాదళం) హారేస్ కాండ్రాన్ (న్యాయశాఖ) వార్ జనరల్ పెడ్రోరామిరెజ్.

కొత్త ప్రభుత్వప్రమాణము

కొత్తప్రభుత్వము రేపు ప్రమాణము స్వీకరిస్తుంది. అప్పుడు రాయబారులవద్ద పిలచి తన విదేశాంగ విధానాన్ని మార్టిసెజ్ వివరిస్తాడు. ఈ ప్రకటన రాయబారులతోనే పొలిమేర రాజ్యాలు జనరలు రాసన్ అధికారాన్ని అంగీకరిస్తా యని అనుకుంటున్నారు.

ఇతరరాజ్యాల వైఖరి

అర్జెంటైనా కొత్త ప్రభుత్వవైఖరి ఎట్లా ఉంటుందో మాద్దామని, సంయుక్తరాష్ట్రాలు ఇతర అమెరికన్ ప్రభుత్వాలు కాయకూర్చున్నట్లు బోనస్ అయిర్సువార్తలు తెలుపుతున్నాయి. లాటిన్ అమెరికన్ రాజ్యాల రాజ్యాంగపత్రాలు గతరాత్రి చిలియన్ రాయబారియొగలాన్ గారియింట్లో సభచేసినట్రించారు. తమము ప్రభుత్వాలవారు ఈ కొత్త ప్రభుత్వాన్ని ఆమోదించేపూర్వం వీరివైఖరి చూచి వ్యవహరిద్దా మనుకొన్నారు.

బ్రిటిషు రాయబారి

బోనస్ అయిర్సులోని బ్రిటిషు రాయబారి ఆర్. హెచ్. హడ్సోగారు కొత్త ప్రభుత్వ యుద్ధమంత్రి రామిరెజ్ గారితో చాలాసేపు నిన్న సంభాషించారు.

సరిహద్దు రాజ్యాల సంబంధం

పొలిమేరరాజ్యాలు, ఇతర రాజ్యాలు కొత్త ప్రభుత్వవైఖరి తెలిసిందాకా తమ నిర్ణయాలకు ఆగుతారని మాంటెవిడియో వార్త గూడా చెపుతోంది సాధ్యమైనంతవరకు కొత్తప్రభుత్వం తటస్థవైఖరి అవలంబించవచ్చును. ఈ విప్లవ సందర్భంలో కమ్యూనిస్టు కార్యక్రమంతోసం కరపత్రాలు వగైరా పంచిపెట్టి ఉబలాటపడేవాళ్లను అరెస్టు చెయ్యవలసిందిగ పోలీసు పెద్ద అధికారి ఉత్తర్వు నిచ్చాడు.

బోనస్ అయిర్స్ పరిస్థితులు

శుక్రవారంనుంచీ బోనస్ అయిర్సుప్రాంతంగా ఉంది. అంతకు కొన్ని మోటార్లను జనం తగలబెట్టారు. పట్టణంపైకి రాసన్ ముట్టడి వల్ల బయట పోరాటంలో 27 మంది చనిపోయ్యారు. 87 గాయపడ్డారు. ప్రజలు మిలిటరీ విప్లవాన్ని హర్షించారు. పోలీసులు యథావిధిగా పనులు నిర్వహించుకుంటున్నారు. శుక్రవారంరాత్రి నగరంప్రశాంతంగా ఉంది. రాత్రి అల్లా పున్నపువ్వులా వెన్నెల కాస్తున్నా విద్యుద్దీపాలు వెలగనూనే ఉన్నాయ్. పత్రికలు వివరాలు చక్కగా ప్రకటించాయి. శాస్త్రయుక్తంగా ప్రవర్తించాలని ఒక పత్రిక, క్రమంగా ప్రజాస్వామ్యపద్ధతి పాలనకు కొత్త ప్రభుత్వం రావాలని ఇంకోపత్రిక వ్రాస్తున్నాయ్.

రేడియో ప్రకటన

రాజీనామాపై కాస్టిలోగారు సంతకం పెట్టడంవల్ల ఆయన స్వతంత్రాన్ని ఏమీ అడ్డుకోలేదనీ, శాంతి భద్రతలు స్థిరంగా చూడబడునని జనరల్ రాసన్ గారి సంతకంతో ఒక ప్రకటన వెలువడినట్లు బోనస్ అయిర్సు రేడియో చెప్పింది.

పౌర, సైనిక వ్యవహారాలకు సర్వసర్వాధికారులుగా కొత్త ప్రభుత్వం తమ్మటోగలురుతోంది. లాప్లాటా వద్దకు నౌకాదళం వస్తోంది. అర్జెంటైనా దేశంలో అంతా శాంతిక్రమంగా జరిగిపోతోంది.

ఎన్నికలు

ఎన్నికలు జరపటానికి సమయం వచ్చిందని కొత్తప్రభుత్వం గుర్తించాలనీ, వీళ్లు అందరుకు సంసిద్ధమైంది లేదని చెప్పలేమని, ప్రజాస్వామ్య పద్ధతులు వీరుఎంతవరకు అవలంబిస్తారో చూచి గాని చెప్పలేమని, అయినా వీరు మిత్రరాజ్యాలతోనే ఉంటారని న్యూయార్కునుంచి రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

అమెరికా వైఖరి

కొత్తప్రభుత్వం కొన్నినిబంధనలకులో బతికినే అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వాధికారులు గుర్తిస్తారని శనివారం రాత్రి తెలిసింది. ఉత్తరులకు మేకాలువల్ల ఇది లేలిగ్గా వాళ్లు చేసేస్తారని అనధికారులంటున్నారు. అయితే రామిరెజ్ కంగ్రెస్ లో స్వవహారాలు తెచ్చి, శాస్త్రపద్ధతిని పరిపాలన నెరపవలసి ఉంది. ఇదిగాక అంతర్జాతీయ విధులను పాటించాలి. ఇవంతా పూర్తి అయితే గాని అమెరికా ఏమీ చెయ్యలేదు. వాషింగ్టనులోని అర్జెంటైనా రాయబారి ఎస్పెల్ గారు కాస్టిలో గారిచే నియుక్తిపొందినా, ప్రజాస్వామ్యంలో తమకు విశ్వాసాన్ని చెల్లడిస్తూ ఉండటంవల్ల ఆయన పదవికి రాజీనామా చేయవలసుంటున్నారు.

ఆశ్చర్యం

అమెరికన్ అధికారుల కీమార్పు ఆశ్చర్యాన్ని కలుగచేసింది. వైట్‌హౌస్‌వారు గాని స్టేటుడిపార్టుమెంటువారుగాని దీనికి అభిప్రాయాన్ని చెప్పలేదు. ఇంకా నాకా, సైనిక పౌరవర్గాల్లో కాస్టిలో విదేశాంగ విధానాన్ని హర్షించేవాళ్లు లేకపోలేదనీ, వీళ్ల సంఖ్య క్రమంగా తగ్గుతోందనీ ఇక్కడి వారివిశ్వాసం. పాతవిదేశాంగ మంత్రి టోనాజోగారు తటస్థవైఖరే మంచిదని గుర్తించి కాస్టిలోను వదలిపోయ్యారు. ఈయన కొత్త ప్రభుత్వానికి మద్దతు నివ్వటం గమనించదగింది. అమెరికా వైఖరి అదివరకే తెలుపబడి ఉండటంవల్ల యిప్పుడు ఏమీ కొందరబడదు తెలుస్తోంది.

రాజీనామా వివరము

"నా రాజీనామాను మిలిటరీ అధికారులకు వప్పజెప్పుతున్నాను" అని అధ్యక్షుడు కాస్టిలో వ్రాశాడు.

ఉత్తరకారలీనాలో విమానదాడి హెచ్చరిక

ఆవిమానం మిత్రవిమానమే యని తెలిసెను

న్యూయార్కు, జూను 6:—

శనివారంనాడు ఉత్తర కారలీనాలో ఎల్మింగ్టన్ రక్షణదళంవారు విమానదాడి హెచ్చరిక చేసినట్లును, అపుడు అమెరికను విమానాలు వెంటనే చర్యకు గడంగెననియు బ్రిగేడియరు జనరలు గ్రేస్ ఓబార్కన్ గారు ప్రకటించిరి. పోతే తెలియని ఏదో విమానం కన్పించినదనియూ, తరువాత అది మిత్రవిమానమే యని తెలిసిందనియు జేరొక ప్రకటన తెలిపెను.

అరబ్బీనులో పహారాచర్యలు

బర్మాలో శత్రుస్థావరాలపై బాంబులు

న్యూఢిల్లీ, జూను 6:—

అరబ్బీనులో మెట్టనేలలు ముఖ్యంగా న్యూంగ్డా బుతిడాంగు ప్రాంతంలో గస్తీ చర్యలు మాత్రమే సాగిస్తున్నదని ఇండియా సమిష్టి యుద్ధకార్యాలయ ప్రకటన తెలిపెను.

రెండుమూడు రోజుల క్రితం మన పహారాదళ మొకటి తమకంటె ఎక్కువ సంఖ్యాబలం గల శత్రుదళమును మాండ్డా సమీపమున నెదుర్కొనెను. మన పహారాదళం తను కేమీ నష్టంలేకుండా 5 గురు శత్రుసైనికులను చంపి అనేకమందిని గాయపరచెను.

నిన్న జూను 5 వ తేదీన ఆర్. ఏ యఫ్ బాంబర్లు పోరాట విమానాల సహాయంతో వెళ్లి బుతిడాంగువద్ద గిడ్డంగులను నదిలో పడవలను బాంబుచేసెను. బాంబులు లక్ష్యానికు సూటిగా తగిలెను. కొన్ని విమానాలు మయూచెనిన్నలాపై విహరిస్తూ కంతెనలను పడవలను ఒక స్టీమరును నష్టపరచెను

ఇతర విమానాలు కొంగాంగ్‌లో శత్రువిమానాలపై దెబ్బతీసి చెదగొట్టెవి.

మన విమానాలన్నీ భద్రముగా తిరిగి వచ్చెను.

అమెరికను విమానదాడులు

అమెరికను విమానాలు జూను 5 వ తేదీన బర్మాలో మొదటివారు పశ్చిమోత్తరమున 6 మైళ్లలో గల అంగానువందలి రైల్వే గోడ్డులను గిడ్డంగులను బాంబుచేసెను. బాంబులన్నీ లక్ష్యానికు తగిలెను. అన్నివిమానాలు భద్రముగా తిరిగివచ్చెను.

లండను, జూను 6:—

ఇండియానుండి బర్మాపై జరిగి దాడులు చేస్తున్న విఖ్యాత ఆర్. ఏ. యఫ్ విమాన దళాలు త్వరలో 10 లక్షల పౌనుల బాంబులు పడవేయుటయు వెయ్యిమారులు విహారాలు జరుపుటయు పూర్తి చేయగలవని విమాన మంత్రివర్గప్రకటన తెలుపుచున్నది.

పసిఫికుయుద్ధవ్యూహం

కర్టిను ప్రసంగం

సిడ్నీ, జూను 6:—

ఆస్ట్రేలియా ప్రధాని కర్టిన్‌గారు నేడు న్యూసౌత్ వేల్సు శాసనసభలో ప్రసంగిస్తూ—నైరుతి పసిఫిక్ యుద్ధరంగాలపై కావలసిన సహాయమునకై గాను గమనించుటకు వాషింగ్టను అధికారులు వాగ్దాన మొనర్చిరని వెల్లడించెను.

మొదట హిట్లరు నోడించాలని నిర్ణయించుకోవడంవలన, జపానుపై వెంటనే పెద్ద దండయాత్రలు సాగించడానికి వీలులేకుండా వుంది. అందుచే ప్రస్తుతం మనం, పసిఫిక్‌లో జపాను ఆక్రమించుకొనిన దీవులపై బలమును కేంద్రీకరించుకొని, అర్థచంద్రాకారముగ నెలకొల్పుకొనియున్న వలు పలు ప్రాకారాలను అక్కడకూడ భేదించుకొని, గోపురికిచొచ్చుకొని పోవాలి. దీనికి సైనిక నౌకాబలాలతోబాటు చాల విమానసహాయమునూడ గావలెను. శత్రువుల నీవిధంగా, ఆస్ట్రేలియాకు చేతి అందుబాటుదూరంలో వంచి వెనుకకు నొట్టివేసినపిదప, తుదిఘట్టములలో ఆస్ట్రేలియాకు పూర్తిగ మిత్రకేంద్రముగ నొనర్చుకొని, శత్రులపై దండయాత్రకు పాల్పడవచ్చు.

పివ్మాట కార్మికశాసనసభవారు, కర్టిన్ మంత్రివర్గవిధానాన్ని ఆమోదించు తీర్మానమును, అత్యధిక సంఖ్యాకబలముతో ఆమోదించిరి.

జపానుపై విమానదాడులు ప్రయోజనంలేదు

"జపానుపై యుద్ధం సాగించాలంటే, ముఖ్యంగా నౌకాబలమే కావాలి." సండే టైమ్సు (లండను) నందు నాకాబలిఖ్యాతి, జపానుపై యుద్ధవ్యూహమును చర్చిస్తూ పై విధంగా వ్రాశాడు. "జపానుపై కేవలం విమానదాడులు సాగించినంత మాత్రాన అంత ప్రయోజనంలేదు. ఏమైనా ఫలితం వుండాలంటే బర్మాను ఆక్రమించుకొనిన జపానీయులను అక్కడనుండి ఆసియా ఖండ తూర్పుతీరాలవరకు జపానుకు సముద్రంలో కాలుపెట్టడానికి వీలులేకుండా చెయ్యాలి పై రెండవ్యూహమే ఎక్కువ లాభకరమైనది."

జపాను వుద్దేశాలు-అడ్మిరల్ నిమిట్జు సంగతి

పసిఫిక్ సముద్రమున అమెరికను నౌకాదళాధిపతియగు అడ్మిరల్ నిమిట్జుగారు ఇనబకు కాలిఫోర్నియా యందలి బిర్కిలే నగరమున కరుదెంచెను. పత్రికా విలేఖరి వారిని ప్రశ్నింపగా, జపానుకు "కడగండ్లను మంత్రాంగము" కొరకు తా నిచటకు వచ్చియుంటి నని నిమిట్జుగారు చెల్లడించిరి.

పసిఫిక్ సముద్రమున మిత్రరాజ్యముల కిపుడు బలవత్తరమగు నౌకా విమాన సైనిక దళములు గలవనియు తమకు గావలసిన ఆయుధసామగ్రి సరిగానే అందుచున్నదనియు నిమిట్జుగారు నుడివిరి.

జపాను ఇపుడు పసిఫిక్‌లో కేవలం దబ్బకాచుకొనే వుద్దేశంలో మాత్రమే వుంది. ఇదివరకు ఆక్రమించుకొనిన వానిని రక్షించుకోడమే వారి వుద్దేశం. అయితే ఈయన నౌకాశక్తిని సద్వినియోగంచేసి రెండవ పక్షమున వైపుపై విరుచుకుపడ్డ తీసి శత్రువులను నేలకూలుచున్నది. కనుక జపానును నిర్మూలించడానికి మనకు వైపు సహాయం అవసరం. కనుక మన మిత్రసమయాన వైపుకు అవసరమగు సహాయమంతా చేయవలసివుంది. మనం జపానునాకాబలాన్ని శిథిలంచేస్తేచాలదు. జపాను సామ్రాజ్యాన్నంతా నిర్మూలంచెయ్యాలి అని నిమిట్జుగారన్నారు.

రాయలసీమ క్షామనివారణనిధి స్థాపన

ఆంధ్రమహాసభ కార్యవర్గ తీర్మానము

బెజవాడ, జూను 7:—

వార్ల వేంకటేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద ఈవారం బెజవాడలో రామమోహన గ్రంథాలయంలోని హాలులో ఆంధ్రమహాసభ కార్యసంఘం సమావేశం ప్రారంభమయింది.

కాటకంవల్ల మిక్కిలి అధికమైన కష్టాలకు గురిఅవుతూవున్న రాయలసీమలోని ప్రజలకు వెంటనే సహాయంచేసి వారికష్టాలను తొలగించడమును గురించే సభలో మిక్కిలి హెచ్చుసేపు సభ్యులు చర్చించారు.

రాయలసీమలో కార్యసంఘ సమావేశం

జూలైనెల మొదటివారంలో రాయలసీమలో వక కేంద్రస్థానంలో మళ్లీ కార్యసంఘసభ జరుగుతుంది. రాయలసీమలో కాటకనివారణ నిమిత్తం పనులుజరుగుతున్న ప్రాంతాలలో సంచారంచేసి వక నివేదికను యీ నెలాఖరులోగా కార్యసంఘంవారికి పంపడానికి వక సద్భావ సూచకసంఘమును రాయలసీమకు పంపుటకు చివరకు సభవారు నిశ్చయించారు.

ప్రత్యేక ఆహ్వానాలు

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పట్టాభి చంద్ర రాజేశ్వరరావు, ఆంధ్ర రైతుసభ కార్యదర్శి నంబూరి ప్రసాదరావు ఆంధ్ర రైతుసభ అధ్యక్షుడు కడియాల గోపాలరావుగార్లు రాయలసీమలో కాటకంవల్ల ప్రజలకు కలుగుతూవున్న యిబ్బందులను పరిశీలించడానికి యిప్పుడు చేస్తూవున్న పనులను కార్యసంఘువారికి తెలియజేసేందుకు కార్యసంఘసభకు రావలసిందని కార్యసంఘంవారు వీరికి ముద్రరిని ప్రత్యేకముగా ఆహ్వానించారు.

సభకు వచ్చిన సభ్యులు

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి తెన్నేటి విశ్వనాథం, పండ్రంగి శేషయ్యరావు, జి. సీతారామారావు, లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కోమారి లక్ష్మీపతి, వార్ల వేంకటేశ్వరరావు, బెజవాడ మ్యునిసిపలు సంఘం అధ్యక్షులు రావుసాహెబు డి. గోవిందరాజులు వాయుడు ఉపాధ్యక్షుడు ఎం. నారాయణ కర్మగార్లు మొదలైనవారు సభకువచ్చారు.

రాయలసీమ క్షామబాధ నివారణనిధి

ఆంధ్రమహాసభ అధ్యక్షులు సర్ విజయగారు రాయలసీమ క్షామబాధనివారణనిధికి తమ మొదటి విరాళంగా రు 1001 రూపాయికి చెక్కు పంపించారు. సర్ విజయగారు జూలైనెల మొదటివారంలోనే రాయలసీమలో పంచారము ప్రారంభిస్తారు, అని సభలో ప్రధాన కార్యదర్శి చెప్పారు.

క్షామబాధ నివారణార్థికి ధనమును సమకూర్చుటకు ఒక ప్రధానసంఘమును ఏర్పరచడానికి సభవారు నిశ్చయించారు. అన్ని రాజకీయ పక్షముల నాయకులను అధికమైన పనుకు బడికలవారిని కొందరిని యీ సంఘంలో సభ్యులుగా నియమిస్తారు మరికొంతమందిని యీ సంఘంలో సభ్యులుగా నియమించడానికి సర్ విజయగారికి అధికారం యిచ్చారు.

మహాసభ వార్షిక సమావేశం

1943 సెప్టెంబరునెల మొదటివారంలోనో రెండవ వారంలోనో బల్లారిలో ఆంధ్రమహాసభ వార్షిక సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ సభలనుగురించి త్వరలోనే కార్యదర్శి సర్ విజయగారు నిర్ధారణగా వక ప్రకటన చేస్తారు.

గవర్నరు అనుమతిని కోరాలి

ఈ వార్షిక సభను రాజమండ్రిలో నా కుండా మరెక్కడనైనా జరపవలెనన్నా కూడా మళ్లీ గవర్నరు అనుమతిని కోరక తప్పదనిన్ని దానిని గురించి మదరాసు గవర్నరుకున్ను సర్ విజయగారికిన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనిన్ని బళారిలో సభలు జరుపడానికి గవర్నరు అంగీకరించకపోవడమన్నీ తెలిసింది.

సర్ విజయగారి ప్రతినిధి

సర్ విజయగారి కార్యదర్శి పులిగడ్డ వేంకటసుబ్బారావుగారు కాసేపటి క్రితం ఈ సభనిమిత్తం బెజవాడ వచ్చారు వీరిచేత సర్ విజయగారి ప్రతినిధిగా హాజరైనారు.

రైలుబళ్లలో సౌకర్యాలు

రాయలసీమలో ఇప్పుడు కరువుబట్టి గాన ఆంధ్రదేశంలో ధాన్యం మొదలైనవి అమ్మడంగాన్నున్న పల్లెలనుంచి వారిని అతిశీఘ్రంగా రాయలసీమకు పంపడానికి రైల్వేశాఖవారు రైలుబళ్లను సమకూర్చి వేసారు (ప్రత్యేకవిలేఖరి)

EDUCATIONAL

THE CHILDREN'S GARDEN SCHOOL "Sumanas", Edward Elliots Rd., Mylapore
RE-OPENS June 21st Kindergarten & School Depts. with Telugu & Tamil Sections. Boarding arrangements.
V. N. & ELLEN SHARMA, Principals.

వేలం నోటీసులు

శ్రీవిజయనగరం ఎస్టేటు, జామి తాలూకా యిలాకా ధర్మవరం గ్రామం తా॥ సర్వే నం. 29/4 & 7, సర్వే 427, సుమారు యా. 16-00 లు మెట్టు భూమి, డిటో తాలూకా యిలాకా తాండ్రిగ్రామం తా॥సర్వే 50/c & I సుమారు యా. 9-00లు గల మెట్టుభూమిన్ని, సానుహార్కు, నజరానాకు తే 17-6-43 దిని నం. 3 లకు విజయనగరం కోటలో బహిరంగముగా యాలం వేయబడును.

(సం.) కె. యన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

విజయనగరం ఎస్టేటు యిలాఖా విజయనగరం తాలూకా ఎ. బి. తాలూకాలోని యీ దిసువ నోటీసు కాబడిన గ్రామములలోని బంజరుసానుకు నజరానాకు తే 17-6-43 దిని విజయనగరం కోటలో బహిరంగముగా వేలం వేయబడును.

1. దుల్యాన గ్రామం సర్వే 26/A ఎ 56-74 పల్లం; డిటో సర్వే 38B డిటో 10-82 పల్లం.
2. గైయితుల చోడవరం సర్వే 70 70-17 మెట్టు.
(3) చోడమ్మ అగ్రహారం సర్వే 3m 58-18; మెట్టు; డిటో సర్వే 1/A 11-87 మెట్టు.
4. సేరర్లవల్స, కిట్టుబత్తి, నెలివాడ గ్రామములలోని సుమారు 100-00 మెట్టు.

కావలయు భోగట్టాకు తాలూ అమీనుగారికిగాని ఎస్టేటు కలెక్టరు వారికిగాని వ్రాయవలెను.

(సం) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

అమ్మకం

దిగువ తెలిపిన డి. సి. 220 వోల్టు ఫ్యానులు వెంటనే అమ్మకమునకు సిద్ధముగా నున్నవి. 14 సీలింగ్ ఫ్యానులు 54" స్వీప్-రెగ్యులేటర్లతో. 8 టేబిల్ ఫ్యానులు 12" బ్లేడ్లు. అన్ని మంచిస్థితిలోనుండి బాగా పనిచేయుచున్నవి. కోరినవారికి ఖరీదులు తెలియజేయబడును. వివరములకు: కే.సి.పి లిమిటెడ్., పుయ్యూరు, (కృష్ణాజిల్లా).

వేలము

భీమునిపట్నం తాలూకాడెపు వలస గ్రామం సర్వేనెంబర్లు 2, 5, 8, 30/A2, 7-3 సుమారు 242 ఎకరములు బంజరుభూములు మెట్టుసాగుకు 16-6-43 తేదీని భీమునిపట్నం మకాంలో నజరానాకు వేలం చేయబడును. కావలయు భోగట్టాకు తాలూ అమీనుగారికిగాని యెస్టేటు కలెక్టరువారికిగాని వ్రాసికొనవచ్చును.

(సం) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్., యెస్టేటు కలెక్టరు

టెండరు నోటీసు

రావెల పంచాయతీబోర్డు ఆఫీసు

పంచాయతీబోర్డు రూరలు డిస్పెన్సరికి 1943-44 సంవత్సరమునకు కావలసిన మూలికలు రసపత్తులు వగైరా సప్లయికిగాను సీల్డుచేయబడిన టెండర్లు 21-6-43 తేదీ సాయంత్రం 6 గంటలవరకు పోస్టుద్వారాగాని స్వయముగాగాని తీసుకొనబడును. టెండరుపత్రములువగైరా వివరములకు రు 2 లు పంపిన పొందగలరు. పదరుసొమ్ము యెస్టిమేటు సంవర్ధనములోను వాపసు చేయబడదు.

(సం) వలేటి పెదనరసింహయ్య,
ప్రెసిడెంటు, గ్రామపంచాయతీబోర్డు,
రావెల (పోస్టు) (Via) గుంటూరు 2-6-43

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి
ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

గంటలపంచాంగం

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి 1943 సం॥ జూన్ 8 మంగళవారం

మం॥ సం ఉ 12-27 ఆశ్రే రా 1-31 వర్జ్య మ 1-5 ల 2-51 కు.

శు॥ షష్ఠి జూన్ 9 బుధవారం

బు॥ మ మ 2-19 మఘ రా 3 54 వర్జ్య మ 2-42 ల 4-28 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ చవితి సోమవారము

నూతన మంత్రివర్గాలు?

కాంగ్రెసు మంత్రివర్గాల పదభ్రష్టతకు కారకులైనప్పటికీ, అద్వయిజర్లతో చిరకాలం దేశాన్ని పాలించటం ప్రభుత్వంవారికిష్టం లేనట్టుతోస్తుంది. నామమాత్రంగా వైనా ప్రజాప్రతినిధులు సహకారం లేకుండా, ప్రధాన రాష్ట్రాల పరిపాలన యావత్తూ అధికార వర్గంచేతనే నిర్వహించబడటం బ్రిటిషు ప్రభుత్వానికి కలవంపులుగా తోచి వుండవచ్చు. కాబట్టి కాంగ్రెసువారు భారీజేసిన మంత్రిపదవుల్లో, ఏవుపాయంచేతనైనా, తక్కినవారిని పాదుకొల్పి, వారిపేరుతో తమయిచ్ఛవచ్చినట్టు పరిపాలనను సాగించటానికి ప్రభుత్వంవారు భగీరథప్రయత్నాలు చేస్తూ వుండటంలో ఆశ్చర్యం లేదు. అంతేకాదు; సాధ్యమైనంత వరకు పదరాష్ట్రాల్లో కాంగ్రెసేతర మంత్రివర్గాలను స్థాపించి, కాంగ్రెసువారు ప్రజాప్రతినిధులు కారనీ, భారతప్రజా విశ్వాసాన్ని కోల్పోయినారనీ ప్రపంచాన్ని నంచించవలెనని కూడా ప్రభుత్వవారి సంకల్పం కావచ్చు. ఇందుకు ముస్లింలీగున్నూ, లీగు నాయకుడైన జిన్నా సాహేబుగారున్నూ ప్రభుత్వంవారికి సమయానుకూలంగా సాయపడు తున్నారు. ముసల్మానులు అధికసంఖ్యాకులుగల బెంగాలు, సింధు, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రాల్లో గవర్నరులకు మ్మకివల్ల ముస్లింలీగువారు సంయుక్తమంత్రివర్గాల నేర్పరచ గలిగారు. అంతటితో ఆగక, హిందువులు అధికసంఖ్యాకులుగా వుండే రాష్ట్రాల్లో కూడా ఈ అన్వేషణ ప్రారంభమైంది. బీహారులో మాజీ ప్రధాని శ్రీకృష్ణసిన్హాగారు మంత్రివర్గనిర్మాణానికి నానాతంటాలుపడుతున్నారు. బీహారు శాసనసభలో కాంగ్రెసువారు, తక్కిన ఏ వొక్క పక్షంకంటే కూడా అధికసంఖ్యాకులై వుండటమే కాకుండా, కాంగ్రెసేతరులు యావన్మంది ఏకమైనప్పటికీ వారికంటె కాంగ్రెసువారే బలాఢ్యులై వున్నారు. కాంగ్రెసుపక్షంలో ఏ విధమైన చీలికలు గాని పొడచూపలేదనీ, కాంగ్రెసువారి ఐకమత్యం చెక్కుచెదర లేదనీ బీహారు కాంగ్రెసు శాసనసభ్యులైన శ్రీ హెచ్. బి. చంద్రగారు ప్రకటిస్తున్నారు. కాంగ్రెసువారికి నాటికీ అధికసంఖ్యాకులై యుండటమూనస్‌గారు గానీ, తదితరులు గానీ బీహారులో మంత్రివర్గాన్ని ఏ విధంగా సృష్టించగలరో వూహించలేకుండా వున్నారు. కాని, బెంగాలులో ఫజులుల్ హక్కు మంత్రివర్గం యొక్క పతనం ఏ విధంగా సాధింపబడిందో, ఆ స్థానే నజీముద్దీన్ మంత్రివర్గం ఏ తీరున ప్రతిష్ఠించబడిందో పరికించి నట్లయితే, అధికారవర్గం అక్రమ విధానానికీ, అశాస్త్రీయ ప్రవర్తనకూ వాడిగట్టిన పక్షంలో బీహారులో నైనా పేరు కొక మంత్రివర్గం ప్రతిష్ఠింప బడటం అనఃభవం కాకపోవచ్చు. ఐతే బీహారు గవర్నరు గారిట్టి అక్రమ ప్రవర్తనకు పాల్పడరని ఆశిస్తున్నాము.

మద్రాసులోకూడా కాంగ్రెసువు మినహాయించి మంత్రివర్గాన్ని నిర్మించటానికి కొన్ని ఆలోచనలు జరిగినవి. హిందూ మహాసభా నాయకుడైన డాక్టరు పి. పరదరాజులునాయుడుగారీ విషయమై ముస్లిం లీగు నాయకులతో సంప్రదించినట్టున్నా, గవర్నరుతో కూడా ఆలోచించినట్టూ అనుధ్వనిన్నాము. నిన్న ప్రకటించబడిన భారత శాసనసభా ఎన్నికఫలితం డాక్టరు పరదరాజులు నాయుడుగారికేగాక, మంత్రివర్గ నిర్మాణోత్సాహులైన తదితర కాంగ్రెసేతర ప్రముఖులందరకూ కనువిప్పయి వుండక తప్పదు. అజ్ఞాతవాసం అనుభవిస్తున్నప్పటికీ, దేశం కాంగ్రెసు పక్షమే అవలంబించి వున్నదనీ ప్రభుత్వ విధానాన్ని ఆమోదించటం లేదనీ, ఈ యెన్నికవల్ల సువిదితం కాలేదా? ప్రభుత్వంవారు ఇంతటనైనా కండ్లుతెరచి, కాంగ్రెసును కూలతోనే యత్నాలు విరమించుకొని, కాంగ్రెసువారితో సయోధానానికి ప్రయత్నిస్తారా?

ఎందుకింత భయం?

సుప్రసిద్ధ అమెరికన్ పత్రికా రచయిత యైన లూయీ ఫిషరుగారు భారతదేశ మంతా పర్యటన చేశారు. అధికారుల ఆదరణను పొందాడు. రాజప్రతినిధితో విందు కారగించాడు. సైనికాధికారుల్తో సంభాషించాడు. ప్రభుత్వం యొక్కా, ప్రజల యొక్కా స్థితిగతులను యావత్తూ ప్రత్యక్షంగా చూచి, గ్రహించాడు. తాను కనినవి, వినినవి, గ్రహించినదానిని ఉన్నదున్నట్టు అమెరికా వాసికీ, తద్వారా యావత్ప్రపంచానికీ ప్రకటించసాగాడు. ఫిషర్‌గారు చేసిన మహాపరాధ మిది. అంతటితో, అధికారుల ఆదరణకూ, ఆతిథ్యానికీ ఒకప్పుడంతగా పాత్రుడైన ఫిషరుగారు హఠాత్తుగ హరి విశ్వాసానికి దూరుడైనాడు. లూయీ ఫిషరుగారు ఇండియాను గురించి ఏమి రాసినా, ఏమి మాట్లాడినా భారత ప్రభుత్వంవారి పరిశీలనకు గురికాందే భారతదేశపు పత్రికలలో ఎక్కడా ప్రచురణ కారాదని ప్రభుత్వంవారు నిషేధించారు. ఫిషరుగారివంటి ఒక్క వ్యక్తి రాతలకు బ్రిటిషుప్రభుత్వం ఇంత హడలిపోవటం వింతకాదూ? ఎంతటి అసహాయ శూరుడైనా అకలంకమైన చరిత్ర లేనివాడు సత్యప్రకటనకు జడియటం సహజమే!

ఫ్రెంచి యువకులు సేనలో చేరవలెను

ఫ్రాన్సులో లావాల్ ఉత్తరువు

లండను, జూన్ 6:—

ఫ్రాన్సునందలి 1942 సంవత్సరపు సైనికదళములకు సంబంధించినవారందరును జెంటనే సమీకరింపబడుదురని లావాల్‌గారు ప్రకటించిరి.

లావాల్‌గారు పైప్రకటన గావిస్తూ ఇట్లు నుడివిరి: ఫ్రాన్సు ప్రభుత్వము జాతీయ సమస్యా భారతులను వహించియున్నది. సైనిక, విమానదళాల సహాయము లేకుండ ఈ పని నిర్వహించగల్గుట ఇంచుమించు అసాధ్యముగనున్నది. ఫ్రాన్సు పరాజయం ఫలితములనుండి కాపాడి, తొల్లింటి సామ్రాజ్యమున కను గుణముగ భవిష్యత్తును సుస్థిరపరచవలె

కస్మా:

సోవియటు విమాన సంరంభం

తుదిదెబ్బకై జర్మనులు టైగరు టాంకులను చేర్చుచున్నారు

మాస్కో, జూన్ 6:—

ఆదివారంరాత్రి వెలువడిన సోవియటు ప్రకటన యిట్లు జెప్పుచున్నది. జూను 5 వ తేదీని యుద్ధరంగాలలో ఎట్టి మార్పు జరుగలేదు.

జూను 5 వ తేదీతో అంతమైన వారమందు విమానయుద్ధాలలో 752 జర్మను విమానాలు నాశమొనర్పబడెను. ఈ కార్యములో మన విమానపక్షు శతఘ్నులు కూడా తోడ్పడెను. అదేకాలమున నష్టమైన సోవియటు విమానాలసంఖ్య 212.

ఒక అనుబంధప్రకటన యిట్లు దెలిపెను. మధ్యరంగంలో సోవియటు రక్షణలను చొచ్చుకొనిపోవుటకు యత్నించిన జర్మనుల కాడి తిరుగగొట్టబడెను. జర్మనులు ఆక్షలమున ఉపసంహరించిరి. ఇదియందక్షిణమున ఒక సోవియటుదళము ఒక పెద్ద శత్రుస్థిరంగిని నాశంచేసి కొందరు జర్మనులను హతమార్చెను. సోవియటుస్కాట్లు జర్మను కందకాలలో ప్రవేశించి 100 మంది జర్మనులను చంపి కొంత సామగ్రిని పట్టుకొనిరి.

యూక్రేనులో గొరిల్లాలు కొందరు యుద్ధరంగానికి వెళ్లి ఒక జర్మనుమిలిటరీ ప్రేయిను పట్టాలనుండి క్రింద పడగొట్టిరి.

క్యూబాను లో మరుకెన పోరాటం

క్యూబాన్ ప్రదేశంలో పోరాటం ప్రజ్వరిల్లి సాగుతున్నట్లు ఆదివారంనాటి జర్మను ప్రకటన దెలిపెను.

విఫలమైన జర్మనుతిరుగుదాడులు

మాస్కో, జూను 6:—

సేవస్కు ప్రాంతంలో జర్మనులు విఫలముగా తిరుగుదాడులు సాగించినట్లు సోవియటు అనుబంధప్రకటన దెలుపుచున్నది. సోవియటు సైన్యము తమ స్థావరములను బలముగా కాపాడుకొనుచున్నారు. 700 జర్మనులు చంపబడిరి. బుబ్నాల్లేయూకు దక్షిణమున సోవియటు దళ ఒక జర్మను పదాతిదళమును నిర్మూలమొనర్పెను.

టెనిస్ గ్రాము రంగంలో సోవియటు దళాలు 100 మందికైగా శత్రుసైనికులను అధీనపర్చను హతమార్చెను. సోవియటు వైమానికులు 22 జర్మను విమానాలను క్రిందికి కూల్చిరి.

కీవు ప్రాంతంలో గొరిల్లాలు ఒక జర్మను శిబిరంపై దాడిగావించి 15 జర్మనులను చంపిరి. జూను 5 వ తేదీని సోవియటు విమానదళము 30 జర్మను లారీలను ఒక మందుసామగ్రి గిడ్డంగిని మూడు పెట్రోలు గిడ్డంగులను నాశంచేసెను. అనేక సైనిక రైళ్లను తునుమాడెను.

తుదిదెబ్బకు జర్మనుల సన్నాహాలు

మాస్కోలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు దెలుపుచున్నాడు.

1000 మైళ్ల తూర్పు యుద్ధరంగంలో జర్మనులకడపటి సారి పెద్ద ఎత్తుగా విజృంభించుటకు తమ పెద్ద టైగరు టాంకులను విశేషముగా అన్ని చోట్లలో చేర్చి సిద్ధంగా నుంచుకున్నారు.

ట్యూనీసియాలో యీ కొప్ప విజయమేమీ సంపాదించక పోయిన యీ టాంకులపై జర్మనులు గొప్పఆశలు పెట్టుకొనియున్నారు.

ఈ రకం కొన్ని టాంకులను యిప్పటికే సోవియటుసేనల వశపరచుకొన్నదని రెడ్ స్టార్ పత్రిక దెలుపుచున్నది. అయినను యిట్టిరకంటాంకులను జర్మనులు రష్యాలో యింతవరకు అతి కొద్దిగానే వాడియున్నారనియు రాబోవు విజృంభణ సమయమున వాడుటకుగాను వాటిని ఉపయోగించక జర్మనులు ఉంచుకొని యున్నట్లును నమ్మబడుచున్నది.

ఫిన్లాండుకు జర్మనుదళాల రాక

ఫిన్లాండు సైనికుల నుస్తులలో జర్మను సైనికదళాలు ఫిన్లాండుకు వస్తున్నవి.

భారము వహించవలసి వున్నది. అందుకుగాను 1942 సం॥ పు తిరగబడి సైనికుల నందరనంటసేవచ్చి పటాలములలో చేరవలసినదని ఉత్తరువు చేయుటకు నిశ్చయించుకొంటిని. ఈ యుత్తరువును తప్పించుకొనప్రయత్నించి జాభము లేదు. అట్లు ప్రయత్నించినవారిమీదను వారి కుటుంబములపైనను గూడ తీవ్రమగు చర్యలు గైకొనబడును. ఏప్రిలు 1 నుండి జూలై 1 వ తేదీలోగా 250 వేల శాత్రిశులు జర్మనీకి పోవలసియున్నది. క్రిందటిసారి నేను హిట్లరును చూచినపుడు వారి కొన్ని సప్లయిలనుగూడ వారడిగినవిషయము నిజమే. కాని హిట్లరు ఇటాలియను విదేశాంగ మంత్రియునుగూడి ఫ్రాన్సు యెడల చాల సానుభూతిని కనపరచిరి. బహుశా మనుయికొనిరచ్చుచున్నా బోల్షివిజమును ప్రతిఘటించు విషయములను మేమపుడు సమగ్రముగ చర్చించితిమి. అని లావాల్ గారు నుడివిరి.

ఇచాంగ్ లో అగ్నిజ్వాలలు

రెండు వైపులనుండి చైనాసేనల ముట్టడి

జపానునాయకుల ఆందోళన

చుంకింగు, జూన్ 6:—

ఇచాంగు కేంద్రపట్టణ మంతయూ అగ్నిజ్వాలల కాహుతి యగుచున్నదని, యుద్ధరంగమునందుండి ఇపుడే వచ్చినవార్తలు దెలుపుచున్నవి. చైనాసేన లిపుడు నదికి రెండువైపులనుండియుగూడ ఇచాంగును ముట్టడించి, ప్రాకారముల బ్రద్దలుకొట్టుచున్నవి. ఇచాంగునుండి— హాంకోనగరమునకు గల రహదారిని చైనాసేన లిదివరకే చాలచోట్ల ఆక్రమించుకొనినవి. ఈ విధముగ ముట్టడింపబడిన ఇచాంగుపట్టణమును, మారుచేమములతో నగర మధ్యభాగమున ప్రవేశించిన చైనీయులు మందుసుండగిడ్డంగులను ప్రేల్చివేయుటచే అంతయు అల్లకల్లోలముగ నున్నది. చైనాసేనలు ఆకస్మికముగ శత్రుస్థావరములపైబడి, ఇచాంగునకు ఎదుట యాంగ్‌ట్సీనది దక్షిణతీరమున గల చాంగ్యాంగు నుండి, వాయవ్యమున గల టంగ్‌టింగ్ పరస్పరరకమున గల దుర్గముల నన్నిటిని గూడ ఆక్రమించుకొనిరి.

ఉత్తర హూనాన్‌లో యెల్లోనది దక్షిణముగ లూయాంగు ప్రాంతముపై జపాను విమానములు నిన్న చాల ప్రదేశములపై బాంబులు సాగించినవి.

ఇటూకోటపై విమానదాడి

చైనా విమానదళం నిన్న ఇటూకోటపై భయంకరమగు విమానదాడులు సాగించింది. దానిఫలితంగా ఇంకా ఆ దుర్గములోనున్న జపానుసేన అమితముగ నష్టపడినది. జపానుసేన లిపుడు, చిన్నచిన్న గుంపులుగానే ఇటూనుండి తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారు. చైనాసేన లచటినుండి ఇంకా తూర్పుగ చొచ్చుకొని పోయి 'జేదికో' పట్టణమును ఆక్రమించుకొనినవి. యాంగుట్సీనదికి ఆవలియొడ్డును చేరిన చైనాసేనలు, హంకోనగరమునకు వాయవ్యమున నున్న టోపి, యుక్ మెంగు పట్టణముల నెరుపుచున్నవి.

జపానుఅధికారుల ఆందోళన

జపానుసేనలకు గల్గిన బ్రహ్మాండమగు పరాజయమును గురించి రాయిటరు విలేఖరి యిటుల దెలుపుచున్నాడు:— ఈ యుద్ధమున చైనాసేనలు, మంచి విమానదళ రక్షణతో పోరాడి శత్రుల పూర్తిగ నిర్జించెను. దీనిఫలితముగ 150 వేల జపానుసేనయందు సుమారు 30 వేల వరకును హతమైనది. జపానులీ దండయాత్రలో చుంకింగ్‌ను ఆక్రమించుట కుద్దేశించియుండెను. యాంగ్‌ట్సీకి దక్షిణమునగల కోటల నాక్రమించుటయే వారి యుద్ధోద్దేశమై యుండును. జపానుసేనలీ యుద్ధంలో పరాజయమందినా, చైనీయులకు గూడ చాల నష్టం కలుగకపోలేదు. చైనీయు లెంతోకాలంగా చేర్చిపెట్టుకొనియున్న యుద్ధసామగ్రిలో చాలభాగము ఈ పోరాటములో కాల్చివేయబడినది. తిరిగి ఇంత సామగ్రి తయారు చేసుకోవడం కష్టసాధ్యమైన పని కాని విమానదళ సహాయము వుంటే చైనాసేనలు జపానీయుల నెంతకులభంగా నిర్మూలింపగలవో ఈపోరాటము వలన చెల్లడిఅయినది.

ఈ విషయాలను గుర్తించి జపాను సైనికనాయకులు చాల ఆందోళన పడుచున్నారు.

జర్మనీలో విమానదాడుల నష్టాలు

చాలాకష్టముగ మన్నవని గోబెల్సు అంగీకరించెను

బర్లిన్, జూన్ 6:—

జర్మను ప్రచార కార్యదర్శి డాక్టరు గోబెల్సుగారు శనివారమునాడు స్వాస్థ్యస్వాభాస్టనం దుపన్యసిస్తూ గత ఫిబ్రవరి మాసమున జర్మనుప్రభుత్వం సంపూర్ణ సమరసన్నాహాలను ప్రారంభించినప్పటినుం' ఇంతవరకు 86 లక్షలమంది ప్రజలు కొత్తగా పనులలోనికి వచ్చిచేరిరని తెలిపిరి.

విమానదాడులు

జర్మనీపై ఇపుడు బ్రిటిషు విమానదళం సాగిస్తున్న దాడులకు తగిన ప్రతీకారం జరిపితీరెదము అని గోబెల్సుగారు వాగ్దానమొనర్చిరి. కాని ఈలోగా బ్రిటిషు విమానదాడులలో నష్టపడిన వారికందరకు తోడ్పడవలెనని గోరిరి. జర్మను విమానాలిప్పుడు ఇంగ్లాండుపై దాడనను రానురాను అధికంచేస్తున్నవి. అయినా యుద్ధబాధితమగు ప్రాంతాలలో ప్రజలస్థితి చాలా కష్టంగానేవుంది.

రష్యా యుద్ధం

రష్యారంగమును గురించి, గోబెల్సుగారు మాట్లాడుతూ తూర్పు రంగమున జర్మను సైనికనాయకుల యుద్ధవ్యూహమును గురించి చేసేమీ ఇపుడు చెప్పటానికి వీలు లేదు. ఎంత త్వరగా కారణం కన్పించబడినా తూ సైనికాధికారు లూరతస్థాల నిపుడేమీ త్రాబయటపెట్టదలచుకోలేదు, అని అన్నారు.

పరిశ్రమలకు ప్రభుత్వ సహాయము

సర్. విశ్వేశ్వరయ్యగారి సూచనలు

బెంగుళూరు, జూన్ 5:—

పరిశ్రమలను వృద్ధిచేయుటకు ప్రజాసంస్థయొక్కటి యుండవలసిన ఆవశ్యకతను వివరించుచు నేటిసాయంకాలము మైసూరు ఛేంబర్ ఆఫ్ కామర్సుసభలో సర్ ఎమ్. విశ్వేశ్వరయ్యగారిట్లు చెప్పిరి:—

దేశరక్షణ కవసరమగు యంత్రములను తయారుచేయుటకు పరిశ్రమలు అవసరము. పరిశ్రమలమూలకముగా సరుకులు ఉత్పత్తి కానిచో సాగరిక జీవనమే జరుగజాలదు. కావున జాతీయప్రభుత్వం తరువాత భారతప్రజల కత్యంత ప్రాముఖ్యము వహించునని పరిశ్రమలే.

పరిశ్రమలవల్ల లాభము

పెద్ద పరిశ్రమలలోను, లాభదాయకమగు పబ్లిక్ వర్కులలోను ఒక వేయికోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టుచో ప్రతి సంవత్సరము వేయికోట్ల రూపాయల సరుకు ఉత్పత్తి యగును. ఒక్క తాతా ఇనుము, ఉక్కు, కంపెనీ గత సంవత్సరము 18 కోట్ల రూపాయల సరుకును ఉత్పత్తి చేసెను.

ఇప్పుడు పారిశ్రామికశాఖ ఇండియా ప్రభుత్వమునం దొక ప్రత్యేకశాఖ కానున్నది. ప్రత్యేకముగా నొక కార్యనిర్వాహక సభ్యుడీ శాఖను పరిపాలించుచున్నాడు. ఈ శాఖవారు పెద్ద పరిశ్రమలకు వెంటనే అభిమానము చూపుటవసరము. దీనితోబాటు ఒక గొప్ప పారిశ్రామికుని యధ్యక్షతన 'ఎకనమిక్ కౌన్సిలు లేక డెవలప్ మెంటు కమిషను' యేర్పరుచుట గూడ అవసరము.

ఆహారపదార్థముల కొరత

ఇప్పుడు దేశములో ఆహారపదార్థముల కొరత విశేషముగా నున్నది. ప్రజలకి చాలినంత ఆహారము, బట్టలేకున్నది. నామమాత్రపు తోడ్పాటులో ప్రజల కష్టములు కొంతవరకు తగ్గును. ఈ కారణముచేత, ప్రజలకు విశ్వాసపాత్రులైన వర్తకులతోను, పారిశ్రామికులతోను కూడిన చిన్న ఉపసంఘములచేత నవసరించి ప్రభుత్వమువారు వ్యవహరింపవలెను.

బీవరిడ్జి ప్లాను

బ్రిటిషుప్రజల సాంఘికభద్రతకైసర్ విలియమ్ బీవరిడ్జిగారొక ప్రణాళికను తయారు చేసిరి. ప్రస్తుత ప్రభుత్వపద్ధతియందలి గొప్ప లోపములు తొలగువరకు యిట్టి ప్రణాళికలు భారతదేశమున కెంతమాత్రము ఉపకరింపవు.

మిల్లులకు విత్తునూనెలు

మద్రాసు, జూన్ 5:—

యంత్రాలను పాపుగతిరిగేటట్లు చేయుటకుపయోగించు నూనెలలో మట్టినూనె (లూబ్రికేటింగు ఆయిలు) లకు బదులు విత్తునూనెల నుపయోగించు పరిశోధన ఒక పెద్దయంత్రాలయంలో జరగుచుండెను. అనుట రోజుకి 22 గంటలు యంత్రాలు తిరుగుతూవుంటాయి. అట్టిచోట కి నెలలుపాటు యంత్రభాగాలకు విత్తునూనెలు పూసియుండగా బాగానే పనిజరిగెను. అదివరకు 95 పౌన్లు మట్టి నూనెలు, 5 పౌన్లువిత్తునూనెలు వాడుచుండిన యంత్రాలయంలో యిపుడు 40 పౌన్లు మట్టినూనెతో 60 పౌన్లు విత్తునూనెలు వాడుచున్నారు. ఇకరాలు పరిశ్రమలశాఖ డైరక్టరుని కనుక్కోవచ్చును.

సంస్కృతతరగతులు తీసివేయరు

గుంటూరుజిల్లాబోర్డు స్పెషలాఫీసరుగారు తమ పరిపాలనక్రిందనున్న పాఠశాలలందు సంస్కృత తరగతులను తీసివేయదలచినట్లు, పండితులకు ఉద్యోగం చాలించినట్లు నోటీసులు యిచ్చినట్లు, తరువాత ప్రభుత్వం ఉత్తరువు వచ్చువరకు వేచియున్నట్లు లోగడ వార్త ప్రకటింపబడెను.

ఈ సూచనకు విద్యాశాఖ డైరక్టరుగారంగీకరించలేదనియూ, రాష్ట్ర ప్రభుత్వం వారుగూడ అంగీకరింపలేదనియు రూఢిగ తెలియుచున్నది.

అన్నామలై విశ్వవిద్యాలయం పట్ల సవరణ

అన్నామలై విశ్వవిద్యాలయంలో మిష్టం వచ్చినవారిని విద్యార్థులుగ చేర్చుకొనుటకు లేనివారిని నిరాకరించుటకును విశ్వవిద్యాలయమునకు అధికారమిచ్చుచును అకడమికు కౌన్సిలును ఎన్నికచేయుటకును తగినట్లుగా చట్టమును సవరించుటకు అధికారులు తలపెట్టినట్లు తెలియుచున్నది. ఈ మార్పులు యీ సంవత్సరంలోనే అమలు జరుపబడును.

సీలాంబారు చెరువుకి రూ 1,07,000

సస్యాభివృద్ధి కార్యక్రమమును అనుసరించి ప్రభుత్వమువారు కోయంబత్తూరు జిల్లా పల్లడము తాలూకా సీలాంబారు చెరువు మరమ్మత్తునకు రూ 1,07,000 మంజూరు చేసిరి. రయితులు యిందుకను ఖర్చులో రూ 25000 యిచ్చుకొనుటకును, ఎకరానికి రూ 8 నీటి తీరువా యిచ్చుకొనుటకు అంగీకరించిరని తెలుపబడెను.

స్వతంత్ర ఫ్రాంసుస్థితి

డిగాలు సేనాని ప్రసంగం

ఆల్జీర్సు, జూను 6:—

ఇతరులు తమ దాస్యవిముక్తి కియ్యాలని ఫ్రాంసు కోరదు. వారెంత అత్యంతమిత్రులైన సరే. ఒకరి దయాధర్మబిచ్చాలుగాని, విరాళాలుగాని ఫ్రాంసు కోరటంలేదు. స్వశక్తికల్ల స్వాతంత్ర్యాన్ని సాధిస్తాం దానివల్లనే వాల్లరి రిపబ్లిక్‌ను స్థాపిస్తాం అని డిగాల్ సేనాని ఇవాళ జరిగిన పైనిక ప్రదర్శనంలో జెప్పాడు.

ఇప్పుడుండే దాస్యరహిత సంఘం విప్లవవేళ రక్షణసంఘంగా మారుతుంది. దీని సభ్యులంతా రక్షణసంఘ సభ్యులుగా వ్యవహరిస్తారు. వీళ్లను కమిజరీ లంటారు. డిగాల్ సేనాని 'శాల్లరిపబ్లిక్' అని తన ప్రసంగంలో ఎత్తుటంలేదు. అప్పుడే ఫ్రాన్సుభావి రాజ్యాంగవిధాన చర్చలు ప్రారంభమైయుండివచ్చును. అయితే లండనులోనూ వాషింగటన్‌లో ఉండే రాయబారులకు యాక్టివైన వ్యక్తులకోసం అన్వేషణ చేస్తున్నారు. క్రొత్తపరిపాలనకు మంచి అంగబలం అవసరమై ఉంది అని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

జర్మనీకి విరుద్ధంగా యూదేతరు అజ్ఞాతంగా ప్రచారం సాగించినారని 47 వేల పరాయిప్రజలు ఉరికంబాలపాలయ్యారు. 20 వేలమంది ప్రవాసశిక్ష నవభవిస్తున్నారని 'దికంబాట్' అనే విప్లవపత్రిక బాగ్దాద్‌ప్రకారం తెలుపుతోంది.

ఇప్పుడు ఫ్రాంసుకు పుష్టికొచ్చైందనీ కేలకొద్దిగ్రైలంఇంజనులు వందలకొలది బారిసు నాశనముచేయబడినవనీ, జర్మనుసోల్జర్లు దోపుడుల దిట్టంగా దండింపబడుచున్నవనీ శత్రుపైనికులు చాలా కష్టంపైన రోజులు గడుపుతున్నారని వ్రాస్తోంది.

విద్యార్థులకు వితరణ రూ. 1,00,000 లు

కీ॥ శే॥ రావుసాహెబ్ ఆదుర్తి రామారావుగారి భూరివిదాళం

గవర్నమెంటు వ్యవసాయ శాఖాధికారిగా పనిచేసి విరమించుకొనిన కీ. శే. రావుసాహెబ్ ఆదుర్తి రామారావుగారు తమ రూపాయలు విరివిచేయు తమ నగదు స్థితిని యావత్తును విద్యార్థుల కుచిత వేతనముల క్రింద వినియోగించునట్లు విల్లు వ్రాసియుండిరి.

ఈ విల్లువ్రాయుటకు పూర్వమే శ్రీ రామారావుగారు తమ యావత్తు భూస్థితిని కూడ విద్యాప్రోషణకే దానము చేసియుండిరి. ఈ దానమునం దెస్కువభాగము బందరు ఆంధ్రజాతీయ కళాశాలకును, ఆలమూరు మిడిల్ స్కూలునకును చెందునని విల్లు తమ బంధుత్వ సంబంధముల వదలుకొని శ్రీ రామారావుగారు 1921 సం॥ న్ కాలగతియై జీవిత శేషము పదేండ్లు విశ్వేశ్వరుని సాన్నిధ్యమున ప్రశాంతముగ జీవించుచున్నారని వ్రాస్తోంది.

కీ॥ శే॥ శ్రీ రామారావుగారు కుక్కలయాశాఖ బ్రాహ్మణులు. ఈ శాఖవారికే వీరి విద్యా వేతనములు వర్తించును. వేతనము తీసికొను చున్నంతకాలము విద్యార్థి అవివాహితుడై యుండవలెను. ఉచితవేతనములు సాధారణముగా విద్యార్థి జీవితములకు సరిపోవును. పైకివచ్చు విద్యార్థులకు చదువు పూర్తియగువరకును సహాయ మివ్వబడును. ఈ వేతనములు దాదాపు, హైస్కూలు విద్యార్థులకు 4, కాలేజి (సంస్కృతము కలిగిన ఆర్ట్సు కోర్సు) విద్యార్థులకు 12, వైద్యము, ఇంజనీరింగు, వ్యవసాయము మొదలగు టెక్నికల్ కోర్సు విద్యార్థులకు 6, అవకాశముండిన ఉన్నతశాస్త్రనిర్వహణ గాని టెక్నికల్ విద్యలనుగాని అభ్యసించు విద్యార్థికి 1, యివ్వబడును. స్త్రీలుకూడ (అవివాహితులు) ఈ వేతనములు పొందవచ్చును. ఇందుకు దరఖాస్తులు ఈమాసాంతములోగా శ్రీ దామెర్ల రామారావుగారికి (మా సీనియరు ట్రస్టీ) దామెర్లవారి యిల్లు, రాజమండ్రి) పంపవలెను. ధర్మకర్తలు వచ్చేనెల మొదట సమావేశమై ఉచితవేతనములు పొందదగిన విద్యార్థులను నిర్ణయించె

ఆంధ్రదేశ వార్తలు

ఏలూరు

జూన్ 3: ఈపురములందు గత నెల 14వ తేదీని స్థాపింపబడిన సంస్కృత పాఠశాల ప్రారంభోత్సవము 31-5-48 తేదీని శ్రీ వారణాశి సుబ్రహ్మణ్య శాస్త్రిగారి అధ్యక్షతను జరుపబడెను. పభితులు శ్రీ పోలుంబి లింగయ్య గారు మొదలైనవారు రుపన్యసించిరి. (స్వ. వి.)

గుడివాడ

జూన్ 1:— కృష్ణాజిల్లా కలెక్టరుగారి అతి సూర్యకాంతి మహాంతిగారి అధ్యక్షతక్రింద గుడివాడపట్టణమందు కెడ్రా సంఘపు శాఖ నొకదాని స్థాపించిరి. గుడివాడ డివిజనలవారుకమిటీ అధ్యక్షులైన టి. ప్రభాకరరావుగారి (గుడివాడ డిప్యూటీ కలెక్టరు) అధ్యక్షతక్రింద జిల్లాకలెక్టరుగారికి వారి పతిగారికి అల్పాహారమిచ్చి సంగబడెను. (ప్ర. వి.)

కార్పొరేషనగరము

జూన్ 2:— ఆదివారమురాత్రి యువతీ యువకులకొరకు ఇచ్చిన శ్రీ కేసరిగోపాల స్వామిదేవాలయము గోపురముపై నుండి కిందికి దూకి గాయపడిన శ్రీ కొమ్మాలపాటి కృష్ణయ్యశెట్టిగారు ఆంధ్రవిశ్వవిద్యాలయపు రిజిస్ట్రారుగారికి వ్రాసినారు.

ఈ కళాశాల స్థాపనకు ముఖ్యకారకులు శ్రీ॥ బి॥ తెల్లాకుల జాలయ్యగారు, పురపాలకసంఘసభ్యులు కమిషనరు. (స్వ. వి.)

అర్డినెన్సుల కేసులు పునర్విచారణ

పెనుగొండ, జూన్ 3:—

ఈ యూరి గగనమువాల్ కేసుయున్న. ఈ తాలూకా కొత్తపోట గ్రామం ఫారెస్టు బంగళాయున్న, కేసులెట్టబడిన కేసులలో ముద్దాయిలు 14 మంది పైన ఛార్జీపెట్టబడి సుమారు 2½ నెలలు కావచ్చినది. ఇటీవలికొత్తగా వచ్చిన సబ్ కలెక్టరుగారికి ఆర్డినెన్సులక్రింద కేసులను విచారించుటకు అధికారములు లేనందువలన పై రెండు కేసులను శ్రీవంతపురం డి॥ కె॥ గారి కోర్టుకు మార్చియుండిరి.

కాని, మరల, పై కేసులు, యీ డివిజన్ సబ్ కలెక్టరుగారేవిచారించవలెనని కలెక్టరుగారు వుత్తర్వు చేసియున్నందున, పై కేసుల కైళ్ళు యిచటికి వచ్చినవి. పై ముద్దాయిల సుమారు 7 నెలలు గారిమండులోవున్నారు.

పై కేసులకు సబ్ కలెక్టరు మొదట నుండి విచారణ ప్రారంభించెదరో లేక గతిన మేజస్ట్రేటు వుత్తర్వును అంగీకరించి, డి నోవో పద్ధతిని ప్రారంభించెదరో తెలియకున్నది.

కేసులు యీనెల 9 వ తేదీ నాటికి వాయిదాపేసినారు. విచారణ కదిలిలో జరుగునని తెలియుచున్నది. (స్వ. వి.)

రాజంపేటలో కమ్యూనిస్టుల అరెస్టు

రాజంపేట, జూన్ 5:—

కడప జిల్లా సాయంత్రం రాజంపేట కాలేజీ కమ్యూనిస్టు కార్యదర్శిపార్టీ ఆఫీసులో జరుగుచుండగా, రాజంపేటపోలీసుసర్కిల్ ఇన్‌స్పెక్టరు సబ్ మేజిస్ట్రేటు సమక్షంలో ఆఫీసును సోదాచేసి కొన్ని ప్రజాశక్తి ప్రచురణలు, పార్టీ లెటర్లు, పార్టీ ఆఫీస బోర్డు, పార్టీ జండాలు, పైరాలను తీసికొని, కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ అర్గనైజరు సంజం నరసింహారెడ్డి, రాజంపేటతాలూకా నాయకుడు యం. రామకృష్ణారెడ్డి, కరువు నివారణపని చేయుటకు కృష్ణజిల్లానుండి వచ్చిన రామమోహన్‌రావ్ అనువారలను అరెస్టుచేసి, రాజంపేట సబ్ జైలులో వుంచిరి. వీరిని ఇండియా రక్షణచట్టము 39-వ సెక్షనుక్రింద డిటైన్ చేసిరి. (స్వ. వి.)

పత్తికొండ

జూన్ 2:— పత్తికొండలో తాలూకా ప్రాథమికోపాధ్యాయపుస్తక భాండాగార శ్రీకళాకుందిరసహోయార్థము శ్రీయుత యమ్మిగనూరు, మానాని సోమప్పగారు 116-0-0 ను విరాళ మొసంగిరి. (స్వ. వి.)

చీమకుర్తి

జూన్ 3:— ఆర్యవైశ్య యువజన సంఘ సాధారణ సభ్యుల సమావేశము నిన్నటి రోజు సాయంకాలము జరుపబడి నూతన సంవత్సరమునకు యీ క్రింది వారిని పరిపాలకవర్గముగా ఎన్నుకొనుట యైనది. అధ్యక్షులు శ్రీ చలవాది సుబ్బరాయుడుశ్రేష్ఠి, ఉపాధ్యక్షులు శ్రీ చలవాది సత్యనారాయణశ్రేష్ఠి, కార్యదర్శి దుద్దు నానమంతరావుగుప్త, సహాయకార్యదర్శి శ్రీ తాళ్లూరి రామస్వామిశ్రేష్ఠి, కోశాధిపతి శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లుశ్రేష్ఠిగారు, శ్రీ దేవరాల వెంకటసుబ్బరావు, కాలా వెంకటేశ్వర్లు, నూనె గురవయ్య, చలవాది వెంకటసుబ్బయ్య, దేసు బాలాజీయ్యగార్లు కార్యనిర్వాహకసభ్యులు.

యీ నెల 1, 2 తేదీలలో సీమకుర్తి ఆర్యవైశ్య యువజనసంఘ వార్షికోత్సవము శ్రీయుత కొల్లా కాశి విశ్వనాథంగుప్తగారి అధ్యక్షతను జరుపబడెను. (స్వ. వి.)

శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారు

వెడనలో సన్మానం

బందరు, జూన్ 2:—

పెడనగ్రామములో నిన్న సాయంకాలము శ్రీ భట్ట వసుంధరాదేవి తృతీయవర్ధంతి, శ్రీ భట్ట వసుంధరాదేవి వయోజన రాత్రి పాఠశాల తృతీయవార్షికోత్సవము, శ్రీమహామహోపాధ్యాయ గ్రంథాలయ చతుర్థవార్షికోత్సవములకు అధ్యక్షులవహించుటకు నేతెంచిన బి॥ సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి అఖండపసన్మానమును వర్ధంత్యుత్సవములు జరుప శ్రీ భట్ట జ్ఞానశోటయ్యగారు, వారి కుమారులు శ్రీ కుమారస్వామిగారలు చేసిరి. సభల ప్రారంభోత్సవము జరుపుట కేతెంచినట్టి యూ, బందరు రెవిన్యూడివిజన్ ఆఫీసరుగారైన శ్రీ టి. మణ్యంగం మొదలియారుగారిని, ఆవారు అస్వస్థులగుట 11 వ కృష్ణాజిల్లా గ్రంథాలయ మహాసభ ప్రారంభకులు శ్రీ మాచేమల్లి రామచంద్రకవిగారిని, శ్రీ తేకుమల్ల రామచంద్రరావుగారిని 14 జతల ఎడ్లచే లాగబడి అలంకరించబడిన ద్విచక్ర శకటములో గొప్పఊరేగింపు చేసిరి. శ్రీ భట్ట కుమారస్వామిగారు, పైవారందరును, అతిథులను హృదయపూర్వకముగా ఆహ్వానించిరి.

తరువాత శ్రీ మణ్యంగం మొదలియారుగారు సభిలప్రారంభించిరి.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారికి సన్మానపత్రము సమర్పించబడెను. బాలకవి శ్రీ బాలిపర్తి శీతారామారావుగారు శ్రీ శాస్త్రిగారిని గురించి పద్యములు చదివిరి.

శ్రీ శాస్త్రిగారు సన్మానములకు కృతజ్ఞతి దెల్పుచూ, వయోజన పాఠశాలల ప్రయోజనము గురించి మాట్లాడి పెడనలో నిలుపబడుచున్న శ్రీ వసుంధరాదేవి వయోజన రాత్రి పాఠశాల పౌరులచే సద్వినియోగ పరుపబడునని ఆశించిరి. (స్వ. వి.)

రేపల్లె తాలూకా మహాజనసభ

రేపల్లెలో సమావేశం

రేపల్లె, జూన్ 2:—

పైసభ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడినది. శ్రీ గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు రానందున శ్రీయుత బుట్టా వెంకటనాంచారయ్యగారిచేత ప్రారంభింపబడినది.

అధ్యక్షులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రస్తుత ఆహారపదార్థముల గురించి జరుగుచున్న ఆందోళన గురించియూ, కిరసనాయిలు, అగ్గిపెట్టెలు, పంచదార మొదలగు వస్తువులు కరువు గురించియూ, ఎలిమెంటరీ పాఠశాలలను విరివిగా స్థాపించవలెననియు, వైద్యాలయములకు మందులు వెంటవెంటనే సంపవలెననియు, రోడ్లు మరమ్మతులు చేయించవలెననియు మాట్లాడినారు.

తరువాత చావలి శ్రీ కృష్ణయ్యపంతులుగారు, చావలి బాలసుందరంగారు, రావు వెంకట్రాయుడుగారు, పొన్నేపల్లి లక్ష్మీనారాయణగారు మాట్లాడినారు.

ఈ సభవారు చిరకాలమునుండి యీ తాలూకా సభలకు సేవచేయుచున్న సిద్ధాబత్తుల చిరంజీవరాఘవులుగారికి అభినందనములు యిచ్చినారు.

ఈతాలూకాలో అన్నిప్రాంతములవారి ముబ్బంగులనుగురించి శ్రీ జిల్లాబోర్డు ఆఫీసరుగారిదగ్గరకు డిప్యూటేషన్ పంపుటకు యీ సభివారికి అధికారము యిచ్చెడెను.

నూతనకార్యవర్గం

యీ దిగువవారు నూతన కార్యవర్గ సభ్యులుగ ఎన్నుకొనబడినారు. మల్లెపల్లి శ్రీకృష్ణం కాదరిగారు, అధ్యక్షులు. చావలి శ్రీకృష్ణయ్య పంతులుగారు, ఉపాధ్యక్షులు. కుడితిపూడి సత్యనారాయణగారు, కార్యదర్శి సి. చిన వీరరాఘవులుగారు, వి. వి. సుబ్బరావుగారు, సహకార్యదర్శులు, మహమ్మద్ మస్తాన్, బడుగు పేతురు, చావలి బాలసుందరం, మద్దుల గిరిరావు, మోటూరి సత్యనారాయణ, బడుగు మంత్రయ్యగార్లు సభ్యులు.

బుట్టా వెంకటనాంచారయ్యగారి అభినందనములతో సభముగింపబడినది. (స్వ.వి.)

కృష్ణాజిల్లా వేరుశనగల మిల్లుల యజమానుల సభ

బెజవాడ, జూన్ 7:—

నూనెగింజల విషయం వాయిదాపేరాల కంట్రాక్టులను పెయ్యకూడదని దొరతనం వారు వుత్తరవుచేశారని, దీనినిగురించి ఆలోచించడానికి కృష్ణాజిల్లా వేరుశనగల మిల్లుల యజమానులసభ యీనెల 5-వ తేదీ జరుగుతుందని యిదివరకు తెలుపబడెను గాని ఆ నాడు సభకు వత్తకు లెవరున్నా రాలేదు. అందువల్ల మెన్న సభ జరుగలేదు. ఈనెల 7-వ తేదీ బుధవారంనాడు సాయంకాలం యీసభ బెజవాడలో శ్రీమతి రాంబా మల్లేశ్వర ఆంధ్రగ్రంథాలయాధికరణంలో జరుగుతుంది. ఈసభకు వర్తకులందరున్ను ముఖ్యంగా రావలెను అని యీసంఘం అధ్యక్షులు ఆలపాటి కుటుంబరావుగారు యీవారాళ ప్రకటించారు. (స్వ. వి.)

అధికపన్నులు, పొగాకు చట్టం రద్దుపరచాలి

తెనాలి డిప్యూటీకలెక్టరువద్దకు రాయబారం

తెనాలి, జూన్ 8:—

తెనాలితాలూకా రైతుసంఘం వారి సూచనమీద నేడు వినమ్మయ్యగారి అధ్యక్షతను తాలూకాలోని వివిధగ్రామములనుండి వచ్చిన వెయ్యిమంది రైతులు పూరేనింపుతో తెనాలి డిప్యూటీకలెక్టరుగారివద్దకు వచ్చిరి. కౌలిల్ మెంటు, పొగాకు చట్టం రద్దు చేయవలెననియు, మరికొన్ని రైతులకు తాలీలకు సంబంధించిన కోర్కెలతో గూడిన మెమొరాండమును తీసుకొనివెళ్లి, కలెక్టరుగారు యాత్రాదర్శనానికి వచ్చిన ప్రముఖులతో మాత్రమే మాట్లాడెదమనియు, మిగతా జనబాహుళ్యముతో పని లేదని పలికిరి. సాయంకాలం శ్రీ కలెక్టరుగారు కారణాంతరమున బెజవాడకు వెళ్లిరి. తహసీల్దారుగారికి సంధ్యానగా వారు గూడా పైవిధముగనే పలికిరి. సాయంకాలం మునిసిపలు లైబ్రరి వద్ద గుంటూరుజిల్లా రైతుసంఘార్యులు శ్రీ కొల్లా వెంకయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ గావించిరి. వాసిరెడ్డి శివలింగప్రసాద్ అన్నె సీతారామయ్య రావిచిన మ్మయ్య మాకినేని బసవ పున్నయ్యగార్లు అధికపన్నులు పొగాకుచట్టం రైతుసంఘాల ఆశోరసమస్యలమీద మాట్లాడిరి. రాయలసీమ కరువునివారణకై నిధి వసూలు చేయబడెను. (స్వ. వి.)

కృష్ణాజిల్లా గ్రంథాలయ మహాసభ

బందరు, జూన్ 2:—

పైసభ నిన్న సాయంకాలము శ్రీ తెల్లాకుల శివశంకరశాస్త్రిగారి అధ్యక్షతన పెడనలో జరిగెను. ఈ సభను శ్రీ మాచేపల్లి రామచంద్రకవిగారు ప్రారంభించిరి.

ఈ క్రింది తీర్మానములు గావింపబడెను. (1) గ్రంథాలయోద్యమవ్యాప్తికి పాటుపడి యిరవల మరణించిన శ్రీ జల్లు వెంకటసుబ్బారావు, రావు సాహెబు చేమూరి శివసుబ్బారావుగార్ల కుటుంబీకులకు సానుభూతి తెలిపిరి. (2) ప్రభుత్వమును, జిల్లాబోర్డులను, పంచాయితీ బోర్డులను, పరతి పంథములను గ్రంథాలయోద్యమమునకు సాయము మొదలగవలెనని కోరుచూ, ప్రభుత్వమువారు ప్రతి పంచాయతీబోర్డును ఒక గ్రంథాలయము నెల్పుకొల్పవలెనని ఈ తీర్మానము నివ్వవలెననియు సభవారు కోరిరి. (3) ప్రతి జిల్లాబోర్డు కే ద్రగ్రంథాలయ మొకదానిని నెలకొల్పి, దేశీయోద్యమములకు ద్వారా ప్రచారము చేయించవలెననియు సభవారు బోర్డులవారిని కోరుచూ, ప్రభుత్వమువారు తాము కార్మిక, కర్షకుల కుపకరించుటకు ప్రచురించు గ్రంథము లన్నింటిని ఉచితముగా గ్రంథాలయములకు సప్లయి చేయాలని ప్రభుత్వమును కోరుచూ, రచయితలు, పబ్లిషర్సు ప్రతిపుస్తకమునకు నిమయమూ పెట్టకు తయారు చేయాలనియు, కోరిరి.

అఖిలభారత గ్రంథాలయమహాసభవారు వచ్చే మూసనందు గ్రంథాలయ రజతోత్సవమును జరుపవలెనని సభవారు కోరిరి.

సభలకు విచ్చేసిన అతిథులందరికి ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కుమారస్వామిగారు వందనాలర్పించిరి. తదనంతరము కూచిపూడివారి భరతనాట్యప్రదర్శనము జరుపబడెను. (స్వ వి.)

శ్రీ శారదానికేతనము

గుంటూరు, జూన్ 3:—

శ్రీ శారదా నికేతనముయొక్క ఆంధ్ర గీర్వాణ సంగీత పాఠ్యక్రమకళాశాలలు, ఎలిమెంటరీ తరగతులు, వేసవి సెలవుల అనంతరము జూన్ 15 వ తేదీన తెరవబడును. కార్యదర్శిగారికి దరఖాస్తులు 15 వ తేదీలోపల చేరవలయును అని శ్రీమతి పున్నా లక్ష్మీబాయమ్మగారు వ్రాయుచున్నారు.

ఒక సెక్యూరిటీఖైదీ విడుదల

పూనా, జూన్ 6:—

విభూతిదినంగారిని 1932 డిశంబరులో అరెస్టు చేశారు. వీరిని పూనా నెరసాలలో సెక్యూరిటీఖైదీగా వుంచారు. వారిని యీవారళ సాయంకాలం వదిలేశారు.

కీ॥ శే॥ శ్రీ గ్రంథి హనుమంతరావు క్షేమగారు

అనకాపల్లి, జూన్ 3:—

వర్తకశిఖామణులు, శ్రీ గ్రంథి హనుమంతరావుశ్రేష్ఠిగారు కొలది మాసములనుండి అనారోగ్యముగా నుంటూ చికిత్స పొందుచు విశాఖపట్నము నుండి, అస్పత్రిలోనే యీనెల 5-వ తేదీ సాయంకాలము స్వర్గస్థులైరి. వీరు అన్నపత్రిక, అనకాపల్లిలో శ్రీ అనుజేయస్వామివారి దేవస్థానమునకు ధర్మకర్తలుగానుండి అనకాపల్లి పురపాలక సంఘమునకు చాలకాలము సభ్యులుగ విశాఖపట్నము తాలూకా బోర్డుకు కొంతకాలము అధ్యక్షులుగ నుండిరి. (స్వ. వి.)

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

జీవిత చరిత్ర విశేషార్థ వివరణ సారాంశ పరిశీలనముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కద్దరుబైండు వెల రూ. 2-0-0. పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అదే రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడదు.

వలయువారు:

ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

ఈ స్పెషల్ సబ్బు బాలకులం ఉపయోగపడును

మా వద్దనున్న 501 సబ్బు తువకలను పొంగునీళ్లలో కరిగించి ద్రవస్వరూపమైన సబ్బుగా ఉపయోగింపవచ్చును.

చెమ్మగలకుండా 501 స్పెషల్ సబ్బును రబ్బరు మేల్ మీద గాని, తీగల పెట్టెలో గాని యుంచుడు.

501 స్పెషల్ పట్టించుటకు రు వస్త్రములను నీళ్లలో బాగా నానవేయుడు.

501 స్పెషల్ సబ్బును బట్టలకు ఎక్కువ పట్టించకూడదు

టాంకో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు - సికింద్రాబాదు.

టాటా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం & బొంబాయి.

501

పాఠశాలలోని బాల బాలికలు గూడ

సహాయ పడవచ్చును

యుద్ధములో నిమగ్నమైయున్న అన్ని దేశములకు,— అన్ని దేశములందు,—ఏవో కొన్ని సరకులు కొఱవడియుండుట సహజము. జర్మనీ వంటి దేశములకు అన్ని వస్తువులును కొఱవయే. ఇందియాకు చిల్లర నాణెములు, రైలుపెట్టెలు,—కొన్ని ప్రదేశములలో ఆహారము, తక్కువపడియున్న సంగతినిగురించి మీరు చదివియేయున్నారు. కాని వీటినన్నింటిని మించి మనదేశమునకు కాగితము ఎక్కువ కొరవడియున్నది.

ఇంకముందీ పాఠ్యగ్రంథములు నోటు పుస్తకములకు కూడా కాగితము లేకపోవచ్చును. అందువలన నోటుబుక్కులు వ్రాయకుండ చూడవలెను. ప్రతి అంగుళము నోటును విడువకుండ ఉపయోగింపుడు. ఒకసారు వాడిన దానినే రబ్బరుతో చెరిపి తిరుగ ఉపయోగించుటకు అనువైన యుండునటుల కలముతోగాక, పెన్సిలుతోనే వ్రాయుడు. కాగితము యుద్ధ సామగ్రిగ వాడింపుడు. కాగితమును పొదుపుచేయుటలో మీరు ఎక్కువ పుస్తకములు సంపాదింప గలిగినచో, మన సేనానులు యుద్ధభూమిలో గెలిచి నిందు పుస్తకములు సంపాదించుటకు అవకాశము కలుగజేయును.

ఇంతవఱకు ప్రభుత్వమువారు నిర్వర్తించినది ఏమనగా

1. గడచిన అరువదిమాసములలోను ప్రదేశమునందు సుమారు 5,000 అన్నులు ఖరీదుగల కాగితపు తగ్గించినది.
2. అంటే కాకుండా ప్రతిశాగితమునకు సరుకులు 100కి 50 వంతునను, అట్టి కాగితము సరుకులు 100కి 33 వంతునను తగ్గించినది.
3. ఎక్కువ కాగితమును ఉత్పత్తిచేయుటకు అవకాశములు కల్పించుటనగా, మిగిలి కాలంకాకనిగ కాగితములోని చక్కములను పాలకరణ తగ్గించినది.

మనము విడిగా చేయవలసినది ఏమనగా...

1. పిల్లల సంరక్షణలన్నింటిను పాలకులు పరిపాలించుట.
2. కలములకు పూనుగ పెన్సిళ్లనుపయోగింపుడు.
3. గ్రాతప్రతి పక్షగ రాయవలసిన అవసరములేకుండ పాఠ్యగ్రంథములను భద్రపరుచుట.
4. పూట పూటకును మధ్య మధ్యలో పూటకును ప్రాత అవకాశమును కేటాయించి ఎక్కువగ నేయుడు.

C. P. U. 198 TG.

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో దేశుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లన్నయీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

తెనాలిలో రజకవేతనము

తెనాలి, జూలై 8:—

తెనాలి తాలూకా ఆంధ్ర రజక మహాసభ ఈ నెల 2 వ తేదీన శ్రీ కొట్టపల్లి వెంకటప్పయ్యగారి అధ్యక్షతన జరిగెను.

ఆంధ్రరాష్ట్ర రజక జనసేవ సంఘ జనరల్ కార్యదర్శిగారైన శ్రీ లింగాల వేదయ్యగారు ప్రారంభోపన్యాసము గావించిరి. శ్రీ పాలపల్లి వీరభద్రరావుగారు, శ్రీ మర్రిపూడి వెంకయ్యగారు సందర్భోచితములగు ఉపన్యాసములిరి. (ఆ. వి.)

రాయలసీమ కరువునిధి

కొడవటిగంటి, జూలై 4:

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారు స్థాపించిన రాయలసీమ కరువునిధికి జూలై 3 వ తేదీవరకు మొత్తం 3601 రూపాయల విరాళములు వసూలయ్యెనని యీరోజు పోస్టు నిలవ రూ 775 యున్నదనియు కార్యదర్శి ప్రకటించియున్నారు.

ఉచితము

నెలకు రూ. 775/-లు గడించుకోండి

నెలకు రూ. 775/-లు గడించుకోవాలనుకుంటూలం ప్రంటీ, మా కియాలో ఫ్రెంచినోట్ల ఏజన్సీని బంధాలించుకోండి 6 తులాల ఫ్రెంచినోట్ల మీకు ఫ్రీగా ఇస్తాము, బహుతి కెనిపోయేటు, కొత్తవారికి ఉపయోగాలు రెండు కూపనులు గా పంపబడును ఇతరులు—అనుభవము, ఎలాంటివారు అయినా ఉపయోగపడి, నిజమైనవారు.

A.2-551

THE ALLIED TRADERS,
(A. P.) P. B. 251, Lahore.

స్వామీస్ బాలజీవన్
పసిబిడ్డలు
ఈ ఉడుకు
తాపపు తాకిడిని
తట్టుకోగల్గుటకు
స్వామీస్ బాలజీవన్
ఇవ్వండి.

వారిని సౌఖ్యపెట్టండి.

1 పౌ॥ రు 0.7-0 4 పౌ॥ రు 1-6-6.

అక్షయ్ కుమార్ ఫార్మసీ
సర్వాపురం.

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్

హెడ్ఆఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్, జార్జ్ టౌన్-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంట్ రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, శ్యాంగరాయ నగరు, పురసవాక్కం.

దక్షిణ యిండియాలోను బొంబాయిలోను అన్ని ముఖ్యమైన పోట్లను బ్రాంచీలు పబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందాచేయ
బడిన మూలధనము రు. 60,00,000
వెల్లించిన మూలధనము
(31-5-48) రు. 27,55,229
రిజర్వు వగైరా ఫండులు రు. 29,44,259
మొత్తం రాబడులు రు. 7 కోట్లకు పైగా

అన్ని విధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు బ్యాంకు బ్రాంచీలు యే ఆఫీసులైనను వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎస్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

దివ్యమైన తరుణం
— గుడ్డ తునకలు —

సిల్కు-మిక్సు నం. 333:- ఇందులో పటికీ, మెయిన్, టర్కీ-ప్యాన్, అంగావాషా తకిలరంగులు కలవు. పరిక్రాఫ్ట్ డిజైనులు. 1½ గజాలు మీదలు 10 గజాలు. 100 పాటలు రు. 1450/- 50 పాటలు రు. 720/- 20 పాటలు రు 295/- 10 పాటలు రు. 150/-

మేబురకం మిక్సు నెం. 444:- సూటింగ్, పట్టుగుడ్డలు, పాప్లిన్, స్ట్రిప్సు, చెక్కు వర్ణరంగులు. పొడవు 2 గజాలు మొదలు 10 గజాలు.

100 పాటలు రు. 700/- 50 పాటలు రు. 360/- 20 పాటలు రు 145/- 10 పాటలు రు. 75/-

కాటన్ మిక్సు నెం. 666:- సూటింగ్ గుడ్డలు, పొక్కా-గుడ్డలు, లాంగ్ క్లాత్సు, జాలి, నూలు బ్లౌంకెట్లు కలవు. 2 గజాల మీదట 10 గజాలవరకు వుండును.

200 పాటలు రు. 275/- 100 పాటలు. 240 50 పాటలు. 175 20 పాటలు రు. 72/-

క్రేప్ మిక్సు నెం 777 రు జన్, కాటన్ ప్రింటింగు, లాంగ్ క్లాత్సు, జాలి, నూలు బ్లౌంకెట్లు కలవు 1 గజము 5 గజాల పొడవు

200 పాటలు రు. 540/- 100 పాటలు రు. 275/- 50 పాటలు 140/- 20 పాటలు రు. 58/-

మరి:—ఇతర అర్డరులకు గుడ్డలకు తప్పకుండా పంపబడును. మీకు కావలసినవి వివరాలు వ్రాయండి. మా కియాలో నమూనాలు పంపబడును. మా కియాలో అర్డర్లు మా స్టాలలో నమూనాలు పంపబడును. మా కియాలో ధరలు తక్కువ. రేట్లన్నియు లాంటివి ఎస్. ఒ. ఆర్. కు పంపబడును.

VERMA BROTHERS, 6 G. Building, Ambewadi, Girgaon. Bombay 4.

బీదసాదల ఇబ్బందులు

నంద్యాలలో ఆహారపదార్థాల కొరత

విజయనగరంలో బియ్యంస్టాల్ ఏర్పాటులు

(మా విలేఖరుల వద్దనుండి)

విజయనగరం, జూలై 4:—

ఈ మధ్యనే పట్టణమునకు ఒక బియ్యపు లారీ రావడమే లైసెన్సు జారీచేయబడుట కేవ పురవాసులు చుట్టుప్రక్కల ప్రజలు బియ్యమునకు చాల ఇబ్బంది పడిపోవుచున్నారు. విశాఖపట్నంజిల్లా కమ్యూనిస్టు పార్టీవారి ఆధిపత్యమున నిన్నటిదినమున సుమారు 4 వేలమంది పౌరులు డిపోలు పెట్టవలసినదిగా కోరుటకు సబుకలెక్టరుగారి వద్దకు జరిగి.

అందుకు సబుకలెక్టరు శ్రీ సి. యస్. రామకృష్ణన్ ఐ. సి. యస్. గారు ఇట్లు చెప్పిరి:—

ఇప్పటివరకు 54 దుకాణములకు అదనముగా 8 సహకారసంఘములకు, 6 వీధులలో కమ్యూనిటీ బిల్లరదుకాణదారులకు, 40 బార్టర్టులలో దుకాణదారులకు బియ్యం అమ్ముటకు లైసెన్సు ఇవ్వబడినది. కుటుంబము 1 కి శే 1 కి రు 1-10-0 చొ॥ 4 శేర్లు ఇచ్చుటకును, మనిషి 1 కి శే ½ బియ్యం ఇచ్చుటకు నిశ్చయించబడినది. కొట్టు 1 కి శే॥కు 5 బస్తాలు అమ్ముటకు ఉత్తరువు చేయబడినది.

కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ అంబళ్లి సూర్యారావుగారు పై నిర్ణయముపై మరి కొన్ని సవరణలు సూచింపగా, ఈవిధముగ రూపుదిద్దినవులు సూచితరువాత, ప్రజాబాహుళ్యమునకు ఆటంకము కలిగియెడల కేవలమింతకొద్దులు ఇచ్చి విధివిధికిని డిపోలు పెట్టిరని శ్రీ కలక్టరుగారు చెప్పిరి.

విశాఖపట్నం కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి శ్రీ అంబళ్లి సూర్యారావుగారు కూడ ఆహార సమితిలో సభ్యులుగా నుండుట అవసరమని అని, శ్రీ కలక్టరుగారు వారిని సభ్యులుగా చేర్చుకొనిరి.

విశాఖపట్నంలో బియ్యంకరవు

విశాఖపట్నం, జూలై 4:—

సుమారు 15 రోజులకుంది యీ పట్నంలో బియ్యం దొరకుట ఒకరోజుకంటె ఒకరోజు బహు కష్టముగా నున్నది. ప్రత్యేకము కో-ఆపరేటివుస్టోర్సు శాఖలూను డిపోలోను, మునిసిపల్ కైరోమస్ గారు పెట్టిన డిపోలలోను, మరికొందు యితరప్రదేశములలోను మొత్తం యే దినమికి రెండు పోట్ల మాత్రము బియ్యం అమ్మబడుచున్నవి. ఈ డిపోలవద్ద యీ పట్నములోని జనసామాన్యమున కంతకును ఒక్కరోజునకు సరిపోవు బియ్యమైనను లభించుటకు సరకు కొలదున్నది. రోజు 1 కి అయినంతల బస్తాల బియ్యం అమ్మకమయ్యే యీ పట్నములో ఇపుడు రోజుకు రెండుమండల బస్తాలు మాత్రమే అమ్మబడుచున్నదనగ చాలమంది ఉదయమునుంచి రాత్రివరకు డిపోలవద్ద కూలి పనులకు కూడ వెళ్ళకుండా పడిగాపులు పడి చిట్టి చివరకు చిట్టిచేతులతో వెనుకకు మరలుచున్నారు. ఏడిపోవడ్డ చూచినవ ప్రజలు క్రిక్కిరిసి ఉంటున్నారు. జనర్దస్తీగా జనసమూహంలోనుంచి త్రోసుకొని వెళ్లినవారికి ఒక రూపాయి చేబియ్యంమాత్రం కొనుకుచున్నారు. ఒక్కొక్కరోజున పోలీసువారు కూడ జనసమూహమును అదుపుచేయలేకపోవుచున్నారు.

నంద్యాలలో ఆహారసరకులకు ఇబ్బంది

నంద్యాల, జూలై 4:—

ఈ పురమున ఆహారధాన్యము దొరకక ప్రజలు మిక్కిలి యిబ్బంది పడుచున్నారు. కొన్నలడిపో దగ్గర మాత్రము జొన్నలు, గోధుమలు ప్రాంచైజ్ స్టోర్సులో బియ్యము విక్రయింపబడుచున్నవి. ప్రతిదుదయమును ప్రజలు వాటికొరకు ఎక్కువగా కూడుచూ, పలువురుకడకు ధాన్యము దొరకక వేసారి యింట్లకు తిరిగి వెళ్లవలసిన వస్తున్నది.

రేషను కార్డులు

రివిన్యూ అధికారులు బియ్యమునకు రేషను కార్డులు తయారుచేసి వాటిని తమవుండి పేరుగాని వెళ్లవలసినదిగా పురజనులందరికీ తెలియచున్నారనియు, యీ పురమందలి 26 వేలమందిజనసంఖ్యలో రెండు, మూడు వందల ప్రజలకు దప్ప అవి యింకను అందియుండలేదనీ తెలియచున్నది. "ఇహపోతే వారు గారినుండి పీటిదప్పనీ వప్పకు బియ్యము విక్రయింపబడవు" అని బియ్యము విక్రయింపలైసెన్సుల బొందియుండు వర్తకులు తమ అంగళ్ల ఎదుట బోర్డులను గంటేంచియున్నారు. అయినప్పటికిని వర్తకులద్వారా తప్ప యితరవర్తకులు ఎవరును బియ్యమును విక్రయించుచుండుట లేదు. అందుచే ప్రజలు మిక్కిలి యిబ్బంది పడుచున్నారు.

జొన్నలకు ఇబ్బంది

జొన్నలకుగాను దాదాపు 4000 రేషను కార్డులు తయారుచేయబడెననియు, అందు దాదాపు 1200 మాత్రము ప్రజలకు పంచబడెననియు, ఆ కార్డులకంటె మించి అమ్మజాలమని జొన్నలడిపోవారు చెప్పుచుండుటచే, మిగతకార్డులు ప్రజలకు ఇవ్వలేదనియూ తెలియవచున్నది.

అహారధాన్యములు వలయు పరిమాణమును యితరప్రాంతములనుండి దిగుమతి, అవసరమగు సరఫరా కేంద్రముల కొరకు నిన్నటి దప్పు పట్టిక లీపురమున బయలుదేరవచ్చునని యు, యీ విషయమున అధికారులు యింతవరకును గవర్నరుచిన నిర్లక్ష్యమే యిందులకు కారణ మనియు చెప్పబడుచున్నది.

చిత్తూరులో బియ్యముపంపకం ఏర్పాటు

చిత్తూరు, జూలై 5:—

31-5-48 తేదిన జిల్లాకలెక్టరు హార్ పకా ఐ. సి. ఎస్. గారి యాజమాన్యమ క్రింద కలెక్టరు ఆఫీసులో చిత్తూరులో బియ్యపు పంపకవిషయమై సభ జరిగినది. అప్పటికు, రివిన్యూ అధికారులు, సహకారశాఖాధికారులు, అనధికారులైన పురప్రముఖులున్ను హాజరైయుండిరి.

ప్రాంతీయకో ఆఫీసరు శ్రీ డి. వి. సుబ్బారావుగారు బియ్యపు పంపకపువిషయమై మాట్లాడుచు చిత్తూరులోని సహకారసంఘములద్వారా బియ్యమును సరఫరా చేయుటయే మంచిదనియు, బిల్లరవర్తకులద్వారా పంపకముచేయుట బాధాకరముగా నుండవనిన్ని అభిప్రాయమిచ్చిరి. దీనినిగూర్చి కొందరు శ్రేష్ఠాభిప్రాయములతో మాటాడిరి కడపట శ్రీ డి. వి. సుబ్బారావుగారి సూచన అమోదింపబడెను.

చిత్తూరులో చేనేత పారిశ్రామిక సంఘము

చిత్తూరు, జూలై 5:—

నిన్నటి సాయంకాలము చిత్తూరు బజారు వీధిలో జిల్లా సూపరింటెండెంటు గారి సతీమణి యామినీమన్యమున మదరాస్ సహకార చేనేత పారిశ్రామికసంఘపు బ్రాంచి స్థాపించబడినది. ఆసమయమున డిప్యూటీ రిజిస్ట్రారు గారు, శ్రీ గాంధిరాజు రామమూర్తిగారు, శ్రీమతి కాంతమ్మ, బిఏ ఎల్‌టి. గారున్నూ చేనేతపరిశ్రమాభివృద్ధిని గూర్చి వివరించి మాట్లాడిరి. సభలో చాలమంది పురప్రముఖులు హాజరై యుండిరి.

గుంటూరుకు దాళబియ్యండిపోలు

గుంటూరు, జూలై 4:—

గుంటూరు కొమరివారగ సంఘము నిన్న సాయంకాలము గుంటూరు పురప్రజల సంక్షేమ ధరణులలో శ్రీ రా. బ. తెల్లాకుల బాలయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమై, ఈ నెల 7 వ తేదీ నుండి గుంటూరు పట్టణములో నాలుగు "దళిత బియ్యపు డిపోలు" ఇబ్బందులు ప్రజలలో పంపిణీ చేయుటకు తీర్మానించిరి. ఈ డిపోలలో బియ్యము రూపాయికి 4½ శేర్లు ప్రకారము యివ్వబడును.

ప్రస్తుతము గుంటూరులో బియ్యము రూపాయికి 3 శేర్లు అమ్మబడుచున్నది.

కాకినాడ పురపాలక సంఘాధ్యక్షునకు ఏలూరులో సన్మానం

ఏలూరు, జూలై 8:—

కాకినాడ పురపాలకసంఘాధ్యక్షులైన శ్రీ పైడా వెంకటనారాయణ జమీందారుగారి పురమున విచ్చేసినసందర్భమున వారికి ఏలూరు వైశ్యబృందమువారు ఘనమైన సన్మానము చేసిరి. ఉదయము ఏలూరు వైశ్యజ్ఞానసమాజమువారు తమ భవనమందు అల్పాహార విందొసంగిరి. మధ్యాహ్నము పురోగేంపు జరిగెను. శ్రీ కళ్యాణపరమేశ్వరీ ధర్మశాలయందు శ్రీ వారి గౌరవార్థము గొప్ప అల్పాహారవిందు దొసంగబడెను. శ్రీమతి యుంగూరి రత్నమ్మగారి అధ్యక్షతన సన్మానసభ జరిగెను.

రాష్ట్రశ్రీ కూజేటి నారాయణరావుగారు శ్రీ వెంకటనారాయణగారి గౌరవార్థము విందు గావించిరి. (స్వ. వి.)

తూ. గో. ఆదిమాంధ్ర మహాసభ

పైమహాసభ సమావేశం ఈనెల 16 తేదీ కాకినాడలో శ్రీ రావుబహదూరు ఎన్. శివరాజుగారి అధ్యక్షతను జరుగును. ఆ సందర్భమున శ్రీ తూరి గోపాలరావుగారి ప్రథమవార్షిక మహోత్సవంకూడ శ్రీ శివరాజుగారి అధ్యక్షతను జరుగును. ఆ సందర్భమున పరిజన పారిశ్రామిక ప్రదర్శనము, హరిజన శ్రేయస్కర పండిత సన్మానము, శ్రీనాయుడుగారి ఛాయాపట ఆవిష్కరణము జరుగును.

బెంజిమెను కేసు

నవమ్మకు కమిటుచేయబడెను

గూడూరు, జూలై 6:—

ఈ దినము గూడూరు సబ్ మేజిస్ట్రీటు వారు వెంకటనరిపోలీసు సబ్‌యిన్ స్పెక్టరు బెంజిమెనుగారిని 341-332 సెక్షనలక్రింద దోషులుగా నిర్ణయించి వారిపై మోపబడిన హరిజన స్త్రీ మానభంగం కేసును చార్జిచేసి కేసును కమిట్ చేసిరి. సబ్‌యిన్ స్పెక్టరు జేలులోనే వున్నారు. (స్వ. వి.)

సహకార సంఘాలపై సేల్సుటాక్సువిధింపరాదు

మదరాసు సహకార సంస్థల సభా తీర్మానం

మదరాసు, జూలై 7:—

ఈ రాష్ట్రంలోగల ప్రధానసహకారసంస్థల సభ మొన్న నిన్న ట్రిప్లికేను అర్బను కో-ఆపరేటివు సొసయిటీల సభాసంకేతమున ఎస్. కె. యజ్ఞనారాయణయ్యగారి అధ్యక్షతను జరిగెను.

కె. సి. రామకృష్ణగారు, ట్రిప్లికేను స్టోరు అధ్యక్షులు స్వాగతోపన్యాసము నొసంగుచు, వస్తువులను వాడుకొనే ప్రజలసొసయిటీల యిబ్బందులన్ని తెల్పుకొనుచు వస్తువులు, భోగవ్యాపారాన్ని కొన్న అందరికి పంచియివ్వగల రాష్ట్రీయ సహకారసంస్థ యొకటి స్థాపించుట అవసరమని సూచించిరి. మదరాసులోనున్న ట్రిప్లికేనట్రోడుకి సప్లయిలు యొక్కవచేయనిది సభ్యులు కానివారికి సప్లయిచేయుటకు వీలుండదనియు, బయట వారు తిరిగి విక్రయించుటకు సరకు కొనుచున్నారనియు, నగరంలో యిదివరకువలె ప్రమాదం భయంలేదు. కనుక తమ సంఘాన్ని సభ్యులకు మాత్రమే విక్రయించుకొన విధిపెట్టుట మంచిదనియు, లేదా రేషనింగుపద్ధతి అమలుజరుపడం మంచిదనియు తెలిపిరి.

కో ఆపరేటివు రిజిస్ట్రారుగారి ప్రసంగం

కో-ఆపరేటివు రిజిస్ట్రారు సత్యనారాయణగారు ప్రారంభోపన్యాసము కొనసాగించుచు, బర్మా పోపులవల్లను యితరకారణాలవల్లను ఆహారపదార్థములు తగ్గిపోవుటే గాక, పంచేవారు అమ్మకపోపులవల్లను, వర్తకులు ధర యెక్కువ కనుక ఆశతో దాచుకొనుటవల్లను, కొనేవారు దొరకదేమోనని ఎక్కువ కొనుచుండుటచేతను చాల చిక్కెర్పడుచున్నదనియు చెప్పిరి. అందుకే ప్రభుత్వవారు రవాణా నిర్బంధనియమాలు చేయవలసివచ్చిన దనిరి.

పశ్చిమ దేశాలలో ఇంట్లో కంటగ్యారంలు తెలిసిన స్త్రీలు ప్లోర్సు నిర్వహణం చేస్తూ వుంటారు. ఇండియాలో గూడ అట్లు చేయడం మంచిదనిరి. వస్తు విక్రయసంఘాలున్ను, వస్తు వుత్పత్తి సంఘాలున్ను అన్యోన్యంగా నుండి కలసి పనిచేయుచు వారం వారం లేక దినదినం సంప్రదించుకొనుచు భోగధరలు నిర్ణయించుకొనుట మంచిదనిరి. వస్తువుల తోబాటు వస్త్రాలుగూడా సహకారసంఘములవారు విక్రయిస్తూ వుండాలనిరి.

అధ్యక్షుని ప్రసంగం

అధ్యక్షులు యజ్ఞనారాయణయ్యగారు తమ ఉపన్యాసమునందు, ఉత్పత్తి సంఘాలకు విక్రయసంఘాలకు బద్ధవైరంగా నుండరాదనియు, 'కో ఆపరేటివు' అన్న పదమొక్కటి ప్రభుత్వ లెక్కలలో వ్రాయబడియుండుటచే ఆ పదమొక్కటిలేక పోయినా, యీ రెండు రకాల సొసైటీలకు కలిసివచ్చేదేమియు లేదనియు, అందుచే వాటికి సామరస్యం కుదుర్చుట కష్టమనియు చెప్పిరి.

తీర్మానాలు

కొండోజాడు సభలో యీ దిగువరీతి తీర్మానాలు అంగీకరించబడెను.

సహకారసంఘాలకు వస్తువుల సప్లయి కోటాను నిర్ణయించు విషయమున జిల్లా కలెక్టరులకు సలహాచేయు సంఘాలు ప్రతి జిల్లాలోను వుండవలెను. ప్రైమరీ సంఘాలు కేంద్రసహకార స్టోర్సులో తమకు కావలసినసరకు కొనాలిగాని కమిషను ఏజెంటులవద్ద కాదు.

నిర్దిష్ట ప్రాంతంలో ఒకే సహకార సంఘం ఏర్పాటు చేయుట మంచిది. సహకారసంఘాలలో నేతగాండ్ర సహకారసంఘముల వస్త్రాలుగూడ విక్రయించుట ప్రోత్సహించవలెను.

క్రొత్తగ ఏర్పడిన సహకారసంఘాలకు యుద్ధం ముగిసేవరకు లేదా ఆరేండ్లవరకు ఆడిటుగుసును ప్రభుత్వంవారు పుచ్చుకోరాదు. అంతకాలంవరకు క్రొత్తగ ఏర్పడిన సంఘాలకు ప్రభుత్వంవారు లేక మున్సిపాలిటీవారు రూ 3000 వడ్డీలేని బుణమియ్యవలెను. వంట కొలుకుగూడ సహకారసంఘాలలో విక్రయించుటకు ఏర్పాటు చేయాలి. సహకారసంఘాలు వస్తువిక్రయం పన్ను చెల్లింపవసరం లేకుండాచేయాలి.

రాష్ట్రీయ కొనుగోలు సంఘం నిర్మాణ విధానం తయారు చేయుటకును, యీ సభలో తీర్మానాలు అమలు జరుపుటకును ఎస్. కె. యజ్ఞనారాయణయ్యగారు కన్వీనరుగా కమిటీ ఏర్పాటు చేయబడెను.

కడపవార్త - ఒకనవరణ

కడప, జూలై 6:—

ఈనెల 1 తేది పత్రికలలో ఆయుర్వేద వైద్యులు శ్రీ గాజులపల్లె వీరభద్రరావుగారు మరణించినట్లు పొరపాటున ప్రకటింపబడెను. వనిశోయినది నిరీశోట వీరభద్రయ్యగారు. ఈ పొరపాటునకు కలతయు విచారించుచున్నాము. (సం. అ. వ.)

ధాన్యం బియ్యం పప్పుల రవాణా

వర్తకులు పొందవలెను

మదరాసు, జూలై 6:—

ధాన్యం, బియ్యం, నూకలు వాటిలోనుండి వచ్చు అటుకులు, పిండి, చోళ్లు, కందులు, రాగి, కొర్రలు వాటిపిండి, కందులు పెసలు శనగలు, ఉలవలు వాటిపప్పులు, ఒక జిల్లానుండి ఇంకో జిల్లాకు అనుమతి లేనిది రవాణా చేయరూడదని నేటిలు ప్రభుత్వము కమిషనరుగారు జూలై 1 వ తేదీ నుండి ఉత్తరువు చేసిరి అనుమతులు కమిషనరుగారి, గ్రేయిను పర్చేజింగు ఆఫీసరు వద్దగాని, కొయంధాజాలకు జిల్లాకలెక్టరు వద్దగాని దరఖాస్తులు పెట్టవచ్చును. జిల్లాలో ఒకభాగం నుండి ఇంకోభాగానికి రవాణాకు రైలువాళ్లు సరుపాయాలు యివ్వకున్నను యితర విధంగా రవాణా చేసుకోవచ్చును. స్వంత ఉపయోగానికి యిదివరకువలెనే కొన్ని నియమములపై భూములున్నవారు స్వంతధాన్యం బియ్యం తెప్పించుకోవచ్చును.

త్వరలో బియ్యంకరువు తీరును

మదరాసు, జూలై 7:—

మదరాసు కలక్టరు టి. భాస్కరరావు నాయుడుగారు నిన్న సాయంకాలం లాలీ హాలులో మహమ్మదీయ హోటల్సు సంఘం ప్రారంభోపన్యాసం ఒసంగుచు, మదరాసునకు దక్షిణజిల్లాలనుండి బియ్యం వస్తున్నవనియు, శనివారంనాడే కొద్దిగ వచ్చినవనియు, పది పదిహేను రోజులలో యిబ్బందితొలగిపోవునని యు చెప్పిరి. ప్రజలు కొందరు మందు దొరకవేమో నన్న భయంతో ఎక్కువగ కొని దాచుకుంటున్నారనియు, లేదనిన వస్తుందని భయపడుచు దాచుకొంటున్నారనియు యిది తరకు కన్న యిపుడు అనుదినం ఎక్కువ బస్తాలు విక్రయిస్తున్నారనియు చెప్పిరి. వచ్చే వారంనుండి అధికంగా 50 మంది వర్తకులకు బియ్యం సప్లయిచేస్తామనిరి. కొందరు వర్తకులు పదిబస్తాలు కొని 5 బస్తాలు ఎక్కువధరకు ధనికులకు అమ్మి, మిగిలినవి కొద్దికొద్దిగ పేదవారికి విక్రయిస్తున్నారనిరి. చిల్లరదుకాణాలకు, చవుకధర దుకాణాలకు యికముందు ఎక్కువ సప్లయి చేస్తామనిరి.

నిన్న ఉదయం రాయపేటలో ఒక చవుకధర దుకాణం కట్టడగారు తెరచిరి. శేషాద్రిపురం ఎలిఫెంటు గేటువద్ద ఒక చవుకధర దుకాణాన్ని తెరచిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 7:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం పెసికపప్పు ఆఫీసురకం		
,, ,, ,,	89-0-0	90-0-0
తేరుసెనగమాసె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు		
గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎస్పెల్లర్		185-0-0
పెంకాయనూనె 88 పౌనులు గల		
డబ్బా 1-కి		17-4-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎస్పెల్లరు		
వర్ ఇంగ్లీషు కాండి 500 పౌ		
నులు గలది 1-కి రకం		220-0-0
చక్కెర		
కాన్పూరు	42-9 3	44-15-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 7:— 1-0 కం.

పవరను 1-కి	(టోకు ధర)	59-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	60-0-0
పెట్లా బంగారు	(తులం)	85-0-0
గోల్డు మూసా తులము 1-కి		84-4-0
నీమువెండి తులము 100-కి (కిడి)		126-0-0
వెండి తులం	1-కి	1-5-0

అఖిల భారత వాతావరణం

పూనా, జూలై 7:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు జూలై 3 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దినపత్రికటింప బడియున్నది.

	(1)	(2)	(3)
అలహాబాదు	107	79	0
బొంబాయి	90	81	0
కలకత్తా	90	77	0
కాన్పూరు	107	76	0
కటకం	95	78	0
డార్జిలింగ్	59	54	4.9
ఢిల్లీ	104	77	0
జేరాదున్	98	72	0
జబల్‌పూర్	115	84	0
కరాచి	90	83	0
లాహోరు	107	72	0
లక్నో	108	75	0
మదరాసు	98	82	0
నాగపూరు	104	82	0
పాట్నా	98	77	0
పెషావరు	105	75	0
షిలాంగ్	71	65	1.5
సిమ్లా	75	63	0

"నోట్ల చెలామణి ఎక్కువ చేయరాదు"

ద. ఇ. వాణిజ్య సంఘ సూచనలపై ప్రభుత్వోద్యోగి సలహా

మదరాసు, జూలై 5:—

నోట్ల చెలామణి తగ్గించుటకు అనుకూల పరిస్థితి లేర్పరుచ, ఇండియా ప్రభుత్వము వారిచే ప్రత్యేకముగా నియమింపబడిన ఉద్యోగి డా॥ నియోగిగారు నిన్న సాయంకాలం ద. ఇ. వాణిజ్యసంఘ సభ్యులతో ఆర్థికవిషయముల గూర్చి చర్చించిరి. అనేక విషయముల గూర్చి చర్చ జరిగెను సరకు తగినంత లేక, నోట్ల ముద్రణ యెక్కువ చేసి దబ్బు చెలామణి యెక్కువగుటచే ధరలు విపరీతంగా పెరిగినవనియు, ప్రపంచములో ఒక మూల బంగారం స్టర్లింగు నిలవయగుచుండగ, ఇంకో మూల కాగితాల ద్రవ్యం నిలవయగుచున్నదనియు, రూ 800 కోట్ల కాగితాల ద్రవ్యం చెలామణిలో ఉపసంహరించి, స్టర్లింగు నిలవలతో ఇండియాలోనున్న విదేశీ పెట్టుబడినంతా ప్రభుత్వంవారు కొనవలెనని, వాణిజ్య సంఘంవారు సూచించిరి.

డా॥ నియోగిగారు బదులు చెప్పుచు, తాను ప్రధానప్రాయం తెలుసుకొనుటకే వచ్చితినని యు, 700 కోట్ల ద్రవ్యం విక్రయించి కాని అంతా చెలామణిలో లేదనియు కరెన్సీనోట్లు బ్యాంకులలోనే మూతబడి యున్నవనియు, ప్రజలలో నమ్మకం కలిగించుటకు, వారి అభిప్రాయం తెలుసుకొనుటకే తాను వచ్చితిననియు చెప్పిరి. దేశీయ సంస్థానాల సహకారంతో 150 కోట్ల నోట్ల ద్రవ్యమును ఉపసంహరించవచ్చునని యు, రాబడిపన్ను ప్రావిజనలు అకౌంటింగు టాక్సులవల్ల మిగిలిన 150 కోట్లు ఉపసంహరించ వచ్చునని యు డా॥ నియోగిగారు సూచించిరి. యుద్ధానంతరం విదేశాలలో యుద్ధానికు కొనుటకు యితర పరిక్రయములకొరకు అప్పటి చేయుకొనియున్న స్టర్లింగు నిలవను వాడుక చేయబడుచు కనుక చిక్కుండదని చెప్పిరి. వాణిజ్య సంఘంవారు గావించిన సూచనలన్ని అధికారులకు తెలియజేసెదనని రి.

ఎం. యు. యు. సి. సోకి

మదరాసు, జూలై 7:—

పై పందెములలో మొన్న సాయంత్రం మదరాసు మెడికలు కాలేజి జట్టు మదరాసు క్రికెటర్ల జట్టు 1-0 గోలుతో గెలిచెను.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, దపవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనద్రవ్యగుణములు అనుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మీమే భరించి పుస్తకము పంపుదును. పరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసికి

పరిరక్షితమైన శరీరమనగా
ఆరోగ్యముగా నుండుట

మీ శరీరములో కష్టి దబ్బినప్పుడు అతిశీఘ్రముగా నుండుడు. ఉత్సాహము పోయి యేమీ చేయబాలకుండుడు. అతి మలబద్ధము జబుబులు, చిన్నచిన్న జబ్బులు రేయుడు. అప్పుడు మీకు, వాటర్‌బరీస్ కాంపౌండుయొక్క ఉపయోగిస్తే గుణము లాభకరము. అది మీ ఆకలిని వృద్ధిచేసి, శరీరమంతయు బలపర్చి, కైశ్యము చేయుకుండా కాపాడి, యౌవనవంతులుగా చేయును. మంచి ఆరోగ్యమునకు నేటినుండి ఆనదినము వాటర్‌బరీస్ సేవించుట ప్రారంభింపుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు
మిమ్ముల ఆరోగ్యవంతునిగా నుంచును.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవన వీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీ కాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవ దినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి నీవింటుకు మరొకటి పైపూతకు. యీ రెండు మందులపేరు "రేజూవిగ్".

ఈ మందును మొట్టమొదట నేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిగ్" ఒకబారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదుచాపకు తిరిగి యిచ్చెదము అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందుదెల రూ. 5/- తపాలవార్జి రు 0-10-0 ప్రత్యేకం.

మరి:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరముల